

ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | బుధవారం 14-10-2026 | సంపుటి - 31 | సంచిక - 142 | రూ : 4 | పేజీలు: 8



సింగరేణి కార్మికులకు
దసరా కానుక...

- సగటున ఒక్కొక్కరికి రూ.1,53,912 బోనస్
- కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 చొప్పున
- ఉప ముఖ్యమంత్రి భట్టి వెల్లడి

హైదరాబాద్: సింగరేణి కార్మికులకు దసరా కానుక కింద రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఆర్జించిన రూ.1,754కోట్ల నికర లాభాల్లో 34 శాతం అంటే రూ.596కోట్లను కార్మికులకు వారి వాటాగా పంపిణీ చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. తరువాయి 2లో

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో
గెలుపే లక్ష్యం



- దసరా లోపు జిల్లాల వారీగా సమావేశాలు
- పార్టీ నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం

హైదరాబాద్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను చాలా సీరియస్‌గా తీసుకోవాలని, గెలుపే లక్ష్యంగా అందరూ కష్టపడి పనిచేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ దిశానిర్దేశం చేశారు. దసరా పండగలోపే ఇన్‌ఛార్జి మంత్రి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల వారీగా పార్టీ నేతలతో సమావేశం నిర్వహించి ఎన్నికల వ్యూహంపై చర్చించాలని సీఎం సూచించారు. మంగళవారం దిల్లీలోని తన అధికారిక నివాసంలో జిల్లాల వారీగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులతో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ‘‘పట్టభద్రుల ఓట్ల నమోదు చాలా కీలకమైన విషయం. అందరూ ప్రతిష్ఠాత్మకంగా తరువాయి 2లో

ప్రయాణికులకు ఊరట
750కి పైగా స్పెషల్ రైళ్లు



2లో

- అవసరాన్ని బట్టి రైళ్ల సంఖ్యను పెంచుతామని వెల్లడి
- ప్రత్యేక రైళ్లలో మూడో వంతు అదనపు ఛార్జీల వసూలు
- రైల్వే స్టేషన్లలో అదనపు టికెట్ కౌంటర్లు, సీసీ కెమెరాల నిఘా

పండుగ సీజన్ దృష్ట్యా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. దసరా, దీపావళి పండుగల సందర్భంగా 750కి పైగా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే మార్గాల్లో ఈ ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. ఈ వివరాలను దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్ఓ శ్రీధర్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. తరువాయి 2లో

ఫ్లైదుబాయ్ కేసు
మరో ఇద్దరు
పైలట్ల అరెస్ట్

- విమానం హైజాక్ చేసేందుకు యత్నించిన పైలట్‌తో వీరికి సంబంధాలు
- గతంలో ఇజ్రాయెల్‌కు విమానాలు నడిపినట్లుగా గుర్తింపు
- సిబ్బందిలోనూ కుట్రకు సహకరించిన వారున్నారన్న ప్రయాణికుడి ఆరోపణ

2లో



అమెరికాలో కరెంట్ కష్టాలు..
13 రాష్ట్రాలకు హై అలర్ట్!

- అమెరికాలోని 13 రాష్ట్రాలు, వాషింగ్టన్ డీసీలో విద్యుత్ కోతల నివారణకు చర్యలు
- 6.5 కోట్ల మంది ప్రజలకు సేవలందించే పీజేఎం గ్రిడ్‌కు ప్రత్యేక అధికారాలు
- అనూహ్యంగా పెరిగిన ఉష్ణోగ్రతలు, నిర్వహణ పనులతో విద్యుత్ వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి
- అవసరమైతే బ్యాకప్ జనరేటర్లు వాడాలని ఇంధన శాఖ ఆదేశాలు
- ఇవి ముందు జాగ్రత్త చర్యలేనని,



ప్రజలు ఆందోళన చెందవద్దని అధికారుల స్పష్టీకరణ

అమెరికాలో తీవ్ర విద్యుత్ సంక్షోభం ముంచుకొస్తోంది. దేశంలోనే అతిపెద్ద విద్యుత్ గ్రిడ్ ఆపరేటర్ అయిన పీజేఎం పరిధిలోని 13 రాష్ట్రాలు, వాషింగ్టన్ డీసీలో బ్లాక్‌అవుట్‌లు సంభవించే ప్రమాదం ఏర్పడింది. దీంతో అమెరికా తరువాయి 2లో

రాహుల్‌పై అమిత్ షా ఫైర్..
ఓటములకు జాబితా సాకా?



- సీఈసీ రాజీనామా డిమాండ్‌తో నిరసనలు చేస్తున్న రాహుల్‌పై అమిత్ షా విమర్శలు
- గుజరాత్ స్థానిక ఎన్నికల ఓటమికి ఓటర్ల జాబితా సవరణ కారణమా అని ప్రశ్న
- గాంధీనగర్‌లో 41 ఏళ్లుగా కాంగ్రెస్ గెలవలేదని గుర్తుచేసిన హోంమంత్రి
- ప్రధాని మోదీకి ప్రజామద్దతుకు గుజరాత్ విజయమే నిదర్శనమని వ్యాఖ్య
- ప్రతికూల రాజకీయాలు వీడి క్షేత్రస్థాయిలో పనిచేయాలని కాంగ్రెస్‌కు సూచన

2లో

యూపీఐ ఛార్జీల అమలుపై
కీలక నిర్ణయం..

- పండగ సీజన్ దృష్ట్యా యూపీఐ ఛార్జీల అమలు వాయిదా
- వ్యాపారుల విజ్ఞప్తి మేరకు నిర్ణయం తీసుకున్న ఎన్‌పీసీఐ
- దీపావళి తర్వాత అమలు చేయనున్నట్టు ప్రకటన
- రూ.2,000 దాటిన లావాదేవీలపై వ్యాపారులకు ఛార్జీలు
- ఛార్జీల భారం వినియోగదారులపై ఉండదని స్పష్టీకరణ

2లో





2లో

ఎల్బీనగర్–హయత్‌నగర్
డబుల్ డెక్కర్‌కు కేంద్రం ఓకే

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భేటీ
- ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ కారిడార్‌కు ఆమోదం
- కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్‌ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్
- హైదరాబాద్-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవేపై సానుకూల స్పందన

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

హైదరాబాద్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను చాలా సీరియస్‌గా తీసుకోవాలని, గెలుపే లక్ష్యంగా అందరూ కష్టపడి పనిచేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ దిశానిర్దేశం చేశారు. దసరా పండగలోపే ఇన్‌ఛార్జి మంత్రి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల వారీగా పార్టీ నేతలతో సమావేశం నిర్వహించి ఎన్నికల వ్యూహంపై చర్చించాలని సీఎం సూచించారు. మంగళవారం దిల్లీలోని తన అధికారిక నివాసంలో జిల్లాల వారీగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులతో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ''పట్టభద్రుల ఓట్ల నమోదు చాలా కీలకమైన విషయం. అందరూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు.. కింది స్థాయి నేతలతో సమన్వయం చేసుకుంటూ ఓటర్ల నమోదుతో పాటు ప్రచారంపైనా దృష్టి పెట్టండి. ఉమ్మడి మహబూబ్‌నగర్‌రంగారెడ్డి హైదరాబాద్, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ స్థానాల పరిధిలో 77 అసెంబ్లీ స్థానాలున్నందున ప్రతి ఎమ్మెల్యేతో వ్యక్తిగతంగా ఇన్‌ఛార్జి మంత్రి మాట్లాడి ఎన్నికల ప్రచారం ఖరారు చేసుకోవాలి. కాంగ్రెస్ ఎమ్మెల్యే లేని నియోజకవర్గంలో పార్టీ సమన్వయకర్త, ఇన్‌ఛార్జిలది కీలక బాధ్యత. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పర్యవేక్షించాలి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారసభ ఏర్పాటుచేయాలి. ఓటర్ల నమోదు కోసం వెళ్లినప్పుడే పార్టీ శ్రేణులు.. కాంగ్రెస్ మద్దతిస్తున్న అభ్యర్థిని గెలిపించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేయాలి'' అని ఉద్బోధించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించాలని మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు. గ్రామ, మండల స్థాయి వరకు పార్టీ ప్రచారం ముమ్మరంగా చేయాలని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరవాత పెద్దఎత్తున ఉద్యోగాల భర్తీని చేపట్టిన అంశాన్ని అందరికీ వివరించాలని నేతలకు సూచించారు. ఈ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన వారికి నామినేటెడ్ సహా పార్టీ పదవుల్లో ప్రాధాన్యమిస్తామని చెప్పినట్లు తెలుస్తోంది. నెల 12న దిల్లీలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రాష్ట్రం తరపున నేతల హాజరు తీరుపైనా చర్చించారు. నిరసన కార్యక్రమంతో దేశవ్యాప్తంగా ఓటర్ల తొలగింపుపై ప్రజల్లో చర్చ జరుగుతోందని నేతలు చెప్పినట్లు సమాచారం. సీఎంను కలసిన వారిలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి, బీర్ల అయిలయ్య, సామేల్, బాలూ నాయక్, కైలాష్ నేత తదితరులున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీని కలసి సర్ జాబితాలో జరిగిన అక్రమాలు, రాష్ట్రంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాలపై చర్చించారు. పలువురు ఇండియా కూటమి నేతలతో మాట్లాడారు.

ప్రయాణికులకు ఊరట
750కి పైగా స్పెషల్ రైళ్లు

పండుగ సీజన్ దృష్ట్యా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. దసరా, దీపావళి పండుగల సందర్భంగా 750కి పైగా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే మార్గాల్లో ఈ ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. ఈ వివరాలను దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్ఓ శ్రీధర్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. ప్రయాణికుల అవసరాలు, రద్దీకి అనుగుణంగా రైళ్ల సంఖ్యను మరింత పెంచేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన వివరించారు. పండుగల వేళ ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా స్టేషన్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులోభాగంగా అదనపు టికెట్ కౌంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు, భద్రత దృష్ట్యా సీసీ కెమెరాల ద్వారా నిఘాను కట్టుదిట్టం చేసినట్లు పేర్కొన్నారు. అయితే, ఈ ప్రత్యేక రైళ్లలో ప్రయాణించే వారు సాధారణ ఛార్జీల కంటే కొంత అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైళ్లలో మూడో వంతు మేర అదనపు ఛార్జీని వసూలు చేయనున్నట్లు రైల్వే శాఖ స్పష్టం చేసింది. పండుగలకు సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికులు ఈ మార్పును గమనించి, అందుకు అనుగుణంగా తమ ప్రయాణాల ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

అమెరికాలో కరెంట్ కష్టాలు.. 13 రాష్ట్రాలకు హై అలర్ట్!

అమెరికాలో తీవ్ర విద్యుత్ సంక్షోభం ముంచుకొస్తోంది. దేశంలోనే అతిపెద్ద విద్యుత్ గ్రిడ్ ఆపరేటర్ అయిన పీజేఎం పరిధిలోని 13 రాష్ట్రాలు, వాషింగ్టన్ డీసీలో బ్లాక్‌అవుట్‌లు సంభవించే ప్రమాదం ఏర్పడింది. దీంతో అమెరికా ఇంధన శాఖ వెంటనే రంగంలోకి దిగి, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు కలగకుండా చూసేందుకు అత్యవసర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాల ద్వారా సుమారు 6.5 కోట్ల మంది ప్రజలకు విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టింది.

అసలేం జరిగింది?

శరదృతువులో అనూహ్యంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడం, దీంతో విద్యుత్‌కు డిమాండ్ భారీగా పెరగడం ఈ సంక్షోభానికి ప్రధాన కారణం. అదే సమయంలో, శీతాకాలానికి సన్నద్ధమయ్యే క్రమంలో అనేక విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ప్రణాళికాబద్ధమైన నిర్వహణ (మెయింటెనెన్స్) పనుల కోసం మూతపడ్డాయి. దీనికి తోడు, ట్రాన్స్‌మిషన్ లైన్లలో కూడా మరమ్మతులు జరుగుతుండటంతో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి విద్యుత్ బదిలీపై పరిమితులు ఏర్పడ్డాయి. ఈ కారణాల వల్ల విద్యుత్ వ్యవస్థ రిజర్వ్ మార్జిన్‌కు దగ్గరగా పనిచేస్తుండటంతో గ్రిడ్‌పై తీవ్ర ఒత్తిడి నెలకొంది. అక్టోబర్ 13 నాటికి విద్యుత్ డిమాండ్ సుమారు 1,11,500 మెగావాట్లకు చేరుకుంటుందని పీజేఎం అంచనా వేసింది. ముఖ్యంగా మేరీల్యాండ్, వర్జీనియా, నార్త్ కరోలినా, వాషింగ్టన్ మెట్రోపాలిటన్ ప్రాంతాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని భావించింది. దీంతో అప్రమత్తమైన పీజేఎం, గ్రిడ్ స్థిరత్వాన్ని కాపాడేందుకు అదనపు అధికారాలు కావాలని అక్టోబర్ 11న ఇంధన శాఖను అభ్యర్థించింది.

ప్రభుత్వం తీసుకున్న చర్యలు

పీజేఎం అభ్యర్థన మేరకు, అమెరికా ఇంధన శాఖ కార్యదర్శి క్రిస్ రైట్ ఫెడరల్ పవర్ యాక్ట్‌లోని సెక్షన్ 202(సి) కింద అక్టోబర్ 12న అత్యవసర ఉత్తర్వులు జారీ చేశారు. అక్టోబర్ 13 నుంచి 16 వరకు ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి. ఈ ఉత్తర్వుల ప్రకారం, గ్రిడ్ స్థిరత్వం కోసం అవసరమైన విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను వెంటనే ఆపరేట్ చేసే అధికారం పీజేఎంకు లభించింది. ఒకవేళ పరిస్థితి మరింత దిగజారితే, చివరి ప్రయత్నంగా డేటా సెంటర్లు, భారీ వాణిజ్య, పారిశ్రామిక సముదాయాల వద్ద ఉన్న బ్యాకప్ జనరేటర్లు, స్టాండ్‌బై యూనిట్లు, బ్యాటరీ స్టోరేజ్ వంటి ప్రత్యామ్నాయ వనరులను కూడా వాడుకోవడానికి అనుమతి ఇచ్చారు. ఇవి కేవలం ముందు జాగ్రత్త చర్యలేనని, నిర్బంధ విద్యుత్ కోతలను (లోడ్ షెడ్డింగ్) నివారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఆదేశాలతో మధ్య అట్లాంటిక్ ప్రాంతంలోని లక్షలాది కుటుంబాలు, వ్యాపారాలకు నమ్మకమైన, సురక్షితమైన విద్యుత్‌ను అందించగలమని ఇంధన శాఖ కార్యదర్శి క్రిస్ రైట్ తెలిపారు. ప్రజలు ప్రస్తుతానికి ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వినియోగంపై ఎటువంటి ఆంక్షలు విధించడం లేదని పీజేఎం ప్రతినిధి ఒకరు తెలిపారు.

సింగరేణి కార్మికులకు దసరా కానుక..

హైదరాబాద్: సింగరేణి కార్మికులకు దసరా కానుక కింద రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఆర్జించిన రూ.1,754 కోట్ల నికర లాభాల్లో 34 శాతం అంటే రూ.596 కోట్లను కార్మికులకు వారి వాటాగా పంపిణీ చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. మంగళవారం ప్రజాభవన్‌లో మంత్రి శ్రీధర్‌బాబు, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు ప్రేమ్‌సాగర్‌రావు, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, కోరం కనకయ్య, మట్టా రాగమయి, పాయం వెంకటేశ్వర్లు, మాలోతు రాందాస్ నాయక్, గండ్ర సత్యనారాయణరావు, విజయ రమణారావులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ''మొత్తం 38,737 మంది శాశ్వత ఉద్యోగులకు సగటున రూ.1,53,912, మరో 29,717 మంది కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున దసరా బోనస్ చెల్లిస్తాం. సింగరేణి సంస్థకు చెందిన భూముల్లో ఇప్పటి వరకు మైనింగ్ చేపట్టని ప్రాంతాలను గుర్తించి, నెహ్రూ హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించాం. పెండింగ్‌లో ఉన్న సుమారు 300 డిపెండెంట్ ఆర్డర్లను 15 రోజుల్లో అర్హులకు అందజేస్తాం. కార్మికుల పేర్ల మార్పులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం. అధికారులకు పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే(పీఆర్‌పీ) చెల్లిస్తాం. కొత్త బొగ్గు బ్లాక్‌లను అదనంగా సాధించడంలో నాడు భారాస ప్రభుత్వం విఫలమైంది. సింగరేణి బొగ్గు ధరలు హేతుబద్ధీకరించాల్సిన అవసరం ఏర్పడింది. విద్యుత్ సంస్థల నుంచి సింగరేణికి రావాల్సిన మొత్తాలను క్రమంగా చెల్లించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం'' అని మంత్రి భట్టి వివరించారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి సింగరేణిని భ్రష్టు పట్టించిన భారాస ఇప్పుడు పోరుబాట పేరుతో ఆందోళనలకు పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. నాడు పరిష్కరించలేని సమస్యలను ప్రతిపక్షంలో ఉండి ఎలా పరిష్కరిస్తారో హరీశ్‌రావు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలతోపాటు పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ విద్యాసంస్థలను ఆధునికీకరించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని చెప్పారు. బోనస్ ప్రకటించిన భట్టిని సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు, మంత్రి శ్రీధర్ బాబు.. శాలువా కప్పి సత్కరించారు.

ఎల్బీనగర్–హయత్‌నగర్
డబుల్ డెక్కర్‌కు కేంద్రం ఓకే

తెలంగాణలోని పలు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై చర్చించగా, కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. హైదరాబాద్‌లోని అత్యంత రద్దీ మార్గాల్లో ఒకటైన ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి గడ్కరీ ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ కష్టాలు గణనీయంగా తీరనున్నాయి. వీటితో పాటు, కృష్ణా నదిపై నిర్మించతలపెట్టిన ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్‌ల శంకుస్థాపన ప్రతిపాదనకు కూడా ఆయన సానుకూలత వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాలను కలిపే హైదరాబాద్‌అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఈ ప్రతిపాదనపై కూడా గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. ఇదే క్రమంలో, నవంబర్ 19 నుంచి 22 వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'ఇండియన్ రోడ్' కాంగ్రెస్ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని గడ్కరీని ఆయన ఆహ్వానించారు.



ఫ్లైదుబాయ్ కేసు: మరో ఇద్దరు పైలట్ల అరెస్ట్

హైదుబాయ్ విమానాన్ని హైజాక్ చేసి, ఇజ్రాయెల్‌లో కూల్చివేసేందుకు పన్నిన ఉగ్రకుట్ర కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి దుబాయ్ పోలీసులు మరో ఇద్దరు ఫ్లైదుబాయ్ పైలట్లను అరెస్ట్ చేశారు. విమానాన్ని తన ఆధీనంలోకి తీసుకునేందుకు ప్రయత్నించిన ఒమన్ పైలట్‌తో వీరికి సంబంధాలు ఉన్నాయని అధికారులు అనుమానిస్తున్నారు. తాజా అరెస్టులతో ఈ కుట్ర పరిధి కేవలం ఒక్కరికే పరిమితం కాదని, దీని వెనుక భారీ నెట్‌వర్క్ ఉందనే అనుమానాలు బలపడుతున్నాయి. గత శనివారం దుబాయ్ పోలీసులు ఆ ఇద్దరు పైలట్లను అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరూ మాల్దీవులకు చెందినవారని, ఫ్లైదుబాయ్‌లో ఇటీవలే విధుల్లో చేరారని సమాచారం. వీరి అరెస్ట్ విషయాన్ని యూఏఈలోని మాల్దీవుల రాయబార కార్యాలయం వారి కుటుంబ సభ్యులకు తెలియజేసినట్లు ఓ మాల్దీవియన్ వార్తా సంస్థ వెల్లడించింది. అయితే, ఈ అరెస్టులపై మాల్దీవుల ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. గత నెల 30న దుబాయ్ నుంచి టెల్ అవీవ్ వెళుతున్న ఫ్లైదుబాయ్ విమానంలో ఒమన్‌కు చెందిన కోపైలట్ హమామ్ అల్‌హమామీ, విమాన కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై గొడ్డలితో దాడి చేసిన విషయం తెలిసిందే. విమానాన్ని తన ఆధీనంలోకి తీసుకుని బెన్ గురియన్ ఎయిర్‌పోర్ట్‌లో కూల్చివేయాలని అతడు కుట్ర పన్నాడు. అయితే కెప్టెన్ స్మిత్ ధైర్యంగా ప్రతిఘటించగా, ఒక ఇజ్రాయెల్ ప్రయాణికుడు కాక్‌పిట్‌లోకి ప్రవేశించి కెప్టెన్‌కు సహాయం చేశాడు. దీంతో విమానాన్ని సౌదీ అరేబియాలోని తబుక్‌కు మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశారు.

సిబ్బంది పాత్రపైనా అనుమానాలు

ఈ ఘటనపై అసాఫ్ అనే ఇజ్రాయెల్ ప్రయాణికుడు చేసిన ఆరోపణలు ఇప్పుడు సంచలనంగా మారాయి. నిందితుడిని బంధించిన తర్వాత, విమాన సిబ్బందిలోని కొందరు అతని కట్లు విప్పేందుకు ప్రయత్నించారని, గాయపడిన కెప్టెన్ నోట్లో ఏదో అనుమానాస్పద మాత్ర వేయబోయారని ఆయన ఆరోపించారు. ఘటనను వీడియో తీయకుండా ప్రయాణికులను అడ్డుకున్నారని కూడా తెలిపారు. ఆ విమానంలో కేవలం పురుష సిబ్బందినే నియమించడం కూడా కుట్రలో భాగమేనని, నిందితుడికి సహాయం చేసేందుకు సిబ్బందిలోనూ కొందరు సిద్ధంగా ఉన్నారనే అనుమానాలకు ఇది తావిస్తోంది.

రాహుల్‌పై అమిత్ షా ఫైర్: ఓటములకు జాబితా సాకా?

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గుజరాత్‌లోని గాంధీనగర్ సహా ఇతర ప్రాంతాల్లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కారణమా? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎస్ఐఆర్ ఇటీవల వచ్చిందేనని, కానీ రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి ప్రవేశించినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ వరుస పరాజయాలను చవిచూస్తోందని, తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఇటువంటి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మంగళవారం 'ఇండియా' కూటమి నేతలు, విద్యార్థి సంఘాలతో సమావేశమైన అనంతరం రాహుల్ గాంధీ మీడియా సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరుగుతున్నాయని, సీఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్యపునరుద్ధరణ కోసమే తమ పోరాటమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాహుల్ మీడియా సమావేశం ముగిసిన వెంటనే స్పందించిన అమిత్ షా, గుజరాత్ ఎన్నికల ఫలితాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. ''గుజరాత్ ప్రజల మనోగతాన్ని ఈ ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయి. యావత్ దేశం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెనుక కొండలా నిలబడి ఉందన్న విషయాన్ని ఈ విజయం చాటిచెప్పింది. గాంధీనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 44 స్థానాలకు గాను బీజేపీ 38 చోట్ల ఘన విజయం సాధించింది. గత ఎన్నికలతో పోలిస్తే బీజేపీ ఓటు బ్యాంకు 10 శాతం పెరిగింది. రాహుల్ గాంధీకి నేను ఒక విషయం స్పష్టం చేయాలనుకుంటున్నాను. గాంధీనగర్‌లో గత 41 ఏళ్లుగా కాంగ్రెస్ ఒక్క ఎన్నికలోనూ విజయం సాధించలేదు'' అని ఆయన గుర్తుచేశారు. ''రాహుల్ జీ, ఈ ఫలితాలకు కూడా ఓటర్ల జాబితా సవరణే కారణమని అంటారా? ప్రధాని మోదీకి, బీజేపీకి ఉన్న ప్రజాదరణను మీరు తోసిపుచ్చుతారా? మీరు తీవ్రంగా ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఒకప్పుడు అధికారంలో ఉన్న కీలక ప్రాంతంలో 41 ఏళ్లుగా గెలవలేకపోవడంపై ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇటీవల పశ్చిమ బెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరిల్లో జరిగిన ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది'' అని అమిత్ షా ఎత్తి చూపారు. ఢిల్లీలో వివిధ పార్టీల కార్యకర్తలను, జనాలను పోగేసినంత మాత్రాన దేశ ప్రజల నమ్మకాన్ని గెలుచుకోలేరని ఆయన హితవు పలికారు. ''దేశ ప్రజల వాస్తవ గొంతుక పొలాల్లో, గ్రామాల్లో, మారుమూల కొండలు, అడవులు, నదీ తీరాల్లో ఉంది. మీకు అక్కడి ప్రజలతో సంబంధాలు తెగిపోయాయి. బీహార్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు వంటి అనేక రాష్ట్రాల్లో ప్రజలు దశాబ్దాలుగా కాంగ్రెస్‌ను తిరస్కరిస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా ప్రతికూల రాజకీయాలు మానుకుని ప్రజలతో మమేకం కావాలి'' అని ఆయన సూచించారు. 2029 లోక్‌సభ ఎన్నికల్లోనూ రాహుల్ గాంధీ, ఆయన మిత్రపక్షాలకు బీజేపీఎన్డీయే కూటమి మరో భారీ ఓటమిని రుచి చూపిస్తుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.


యూపీఐ ఛార్జీల అమలుపై కీలక నిర్ణయం..
వ్యాపారులకు పండగ ఊరట!

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా జరిపే మర్చంట్ లావాదేవీలపై ప్రతిపాదిత ఎండీఆర్ ఛార్జీల అమలును వాయిదా వేస్తున్నట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) ప్రకటించింది. పండగ సీజన్ సమీపిస్తున్న తరుణంలో వ్యాపారుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దీంతో వ్యాపార వర్గాలకు తాత్కాలికంగా ఊరట లభించినట్లయింది. ఈ విషయంపై మంగళవారం సమావేశమైన యూపీఐ అండ్ సర్వీసెస్ స్టీరింగ్ కమిటీ, ఈ నిర్ణయాన్ని ఖరారు చేసింది. ''పండగ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, ఎంపిక చేసిన పర్సన్‌టుమర్చంట్ (పీ2ఎం) యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్)ను దీపావళి తర్వాత అమలు చేయాలని నిర్ణయించాం. కచ్చితమైన తేదీని త్వరలోనే ప్రకటిస్తాం'' అని ఎన్‌పీసీఐ ఒక ప్రకటనలో పేర్కొంది.

ఇందిరమ్మ ఇళ్లు పేదల ఆత్మగౌరవానికి ప్రతీక

*** చైర్‌పర్సన్ జ్యోతి రమేష్ నాయక్**

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 10వ వార్డు విఠారం తండాలో నిరుపేద కుటుంబానికి చెందిన గుగులోత్ వీరు, ధరణి దంపతుల కొత్త ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం ఈరోజు ఘనంగా జరిగింది. మహబూబాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై కుటుంబాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్లు పేదలకు నమ్మకం, భద్రత, ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రతి అర్హుడైన




పేద కుటుంబానికి ఇంటిని అందించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పట్టణంలో రోడ్లు, తాగునీటి సరఫరా, వీధి లైట్లు,మౌలిక వసతుల అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 10వ వార్డు మాజీ కౌన్సిలర్ భూక్యా శ్రీను, 9వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ చుక్కా వెంకటేష్, నరేష్, 9వ వార్డు మాజీ కౌన్సిలర్ బానోత్ హరిసింగ్, 31వ వార్డు కౌన్సిలర్ గడిపెల్లి చరణ్ గౌడ్, కుమారస్వామి, భిక్షం, హరి, ఉప్పలయ్య, పవన్, రాములు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలి

*** జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

*** ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని, జిల్లాలో శాంతిభద్రతలను పటిష్టంగా నిర్వహించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు. మంగళవారం ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, కేసుల పురోగతి, పెండింగ్ దర్యాప్తులు, సిబ్బంది హాజరు, నేరస్తులపై నిఘా తదితర అంశాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, చట్టపరిధిలో సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల గ్రామీణ ప్రజలను అప్రమత్తం చేయాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు పోలీసుల సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా విజిబుల్ పోలీసింగ్‌ను పటిష్టం చేయాలని ఎస్పీ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెంచాలని, డయల్ 112కు ఫిర్యాదు అందిన వెంటనే పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు అండగా నిలవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ నాగేశ్వరరావు, ఎస్ ఐ జ్యోతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడాలి

*** జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్**



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : రానున్న కాలంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని ప్రజలు నీటిని పొదుపుగా వాడాలని జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ సూచించారు.మంగళవారం డివిజన్ పరిధిలోని జగద్గిరి నగర్ లో తాగునీటి కోసం నూతనంగా చేపట్టిన పైపులైన్ పనులకు డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కార్పొరేటర్ గా ఎన్నికైన నాటి నుండి జగద్గిరిగుట్ట డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా తాగునీరు, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు పలు మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొగ్గుల సురేష్, తోక యాదగిరి, మనోజ్, మాయ కోటి ప్రభాకర్, బ్రహ్మయ్య, బి. ప్రభాకర్, కుమారస్వామి, సంతోష్, సత్తిరెడ్డి, విజయ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులకు 34% లాభాల వాటాను ప్రకటించడం పట్ల హర్షం

*** ఎండి రజాక్**



ప్రజాస్ఫూర్తి,కొత్తగూడెం:రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు క్యాబినెట్ మినిస్టర్స్ ఆదేశాల మేరకు సింగరేణి యాజమాన్యం సంయుక్తంగా కార్మికులకు లాభాల వాటాను 34 శాతం ప్రకటించడం ,డీఎల్ఆర్ కార్మికులకు గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా 5500 రూపాయలు డీఎల్ఆర్ కార్మికులకు చెల్లింపులు అందించడం పట్ల ఐఎన్టీయూసీ జాతీయ నాయకులు సూచన మేరకు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ ఆధ్వర్యంలో వర్క్ షాప్ నందు కార్మికులకు స్వీట్లు తినిపించుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎండి రజాక్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి యాజమాన్యానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుటిక రాజేశ్వరరావు, సకినాలు సమ్మయ్య, కొమరయ్య, భీముడు, మెంగని.అశోక్, చిలక రాజయ్య, ఎం.డి సత్తార్ పాషా, గోపు కుమార్ స్వామి, ఈ మోహన్ రెడ్డి,కే.నటరాజ్, జి.మల్లికార్జున రావు, జల్లి కిరణ్, భాను కమల్, సీతారాం, కార్మిక నాయకులు, వర్షాప్ ఉద్యోగులు, డిఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:సూర్యాపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది.కమిషనర్ హన్మంత రెడ్డి పాల్గొని మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఈ సందర్భంగా మహిళా కౌన్సిలర్లు మెప్మా ఆర్ పిలు, మహిళ సిబ్బందితో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ బతుకమ్మ పాటలకు ఆడి పాడి సందడి చేశారు. కార్యక్రమంలో ఆర్వో జ్ఞానేశ్వరి, మెప్మా టిఎంసి వసంత్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మాదవి, గౌసుద్దిన్, జూనియర్ అసిస్టెంట్ లు ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్, యాదగిరి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

ఆసిఫాబాద్‌లో ఎన్ హెచ్ఎం ఏఎన్ఎంలు, ఆయుష్ వైద్యుల నిరవధిక సమ్మె



ఆసిఫాబాద్ (ప్రజా స్ఫూర్తి):కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ఎన్ హెచ్ఎం జేఏసీ ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు, ఆయుష్ వైద్యులు తమ ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు అందించినా ప్రభుత్వం ఇప్పటివరకు తమను రెగ్యులర్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నిరసనలో భాగంగా ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని, సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం కేడర్ ఫిక్సేషన్ అమలు చేసి 100% గ్రాస్ శాలరీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేసి ఎన్ హెచ్ఎం ఉద్యోగులందరినీ స్టేట్ హెల్త్ సొసైటీ లోనే కొనసాగించి 'స్పర్శ్' ద్వారా నేరుగా వేతనాలు అందించాలని కోరారు. అలాగే 5% ఇంక్రిమెంట్, 8% లాయల్టీ బోనస్ ఇవ్వాలని, ఇతర ప్రభుత్వ శాఖల మాదిరిగా మహిళా సిబ్బందికి కేడర్‌తో సంబంధం లేకుండా 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని పేర్కొన్నారు. ఉద్యోగి మరణిస్తే 20 లక్షల ఎక్స్‌గ్రేషియా/ఇన్సూరెన్స్‌తో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, ఉద్యోగ భద్రతతో పాటు ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల 5వ తేదీ లోపు జీతాలు చెల్లించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న 9 నెలల పి ఆర్ సి మరియు ఏరియర్స్‌ను తక్షణమే విడుదల చేయాలని, జి ఓ నం. 60 ,1195 ప్రకారం పెంచిన వేతనం చెల్లించాలని స్పష్టం చేశారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

వైద్య సేవలపై కలెక్టర్ సమీక్ష

*** లక్ష్యాల సాధనకు ప్రత్యేక దృష్టి సారించాలి..**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి: జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ నుంచి వైద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి,వైద్య ఆరోగ్య శాఖ పనితీరు, వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై నెలవారీ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా వైద్య సేవలు,గర్భిణులనమోదు, ఎఎన్సీ పరీక్షలు, ప్రసవానంతర సేవలు, పిల్లల ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అర్హులైన గర్భిణులందరికీ సకాలంలో వైద్య పరీక్షలు అందేలా చూడాలని, హైరిస్క్ గర్భిణులను గుర్తించి నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రతి వైద్యాధికారి తమ పరిధిలోని ఆరోగ్య కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వహించకుండా, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఎల్ నినో నేపథ్యంలో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత

*** ఉద్యానశాఖ అధికారి జినుగు మరియన్న**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:ఎల్ నినో,వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా బోర్లు,బావుల కింద నిత్య ఆదాయం ఇచ్చే ఆరుతడి పంటల సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఉద్యానవన , పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న సూచించారు.మంగళవారం కొత్తగూడ మండలం కార్లాయి గ్రామంలో సర్పంచ్ పుష్ప ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో బోర్లు, బావుల కింద 50 ఎకరాలలో ఆయిల్ పామ్, నిమ్మగడ్డి, కూరగాయలు, మల్బరీ,ఉల్లి, మునగ, పండ్లు, పూలు, నూనె గింజలు,అపరాలు, చిరుధాన్యాలు, కొబ్బరి, కోకో, అవకాడో వంటి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలన్నారు. ప్రోట్రేలో నారు పెంపకం,ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి, వేప నూనె వాడకం, పసుపు అట్టల వాడకం పంటి మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మునిప్రసాద్, ఉద్యాన శాఖ ఫీల్డ్ అధికారులు కిషోర్, రమేష్,విజయపాల్, అగస్టిన్, అశోక్, రైతులు తాటి పాపయ్య, సురేష్ తదితరులు.

ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సకల మానవాళికి ఆకలి తీర్చే పరబ్రహ్మ స్వరూపమైన అన్న ప్రసాదాన్ని వరముగా అందించే అన్నపూర్ణాదేవి అలంకారాన్ని దేవి శరభద్ర నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మూడవరోజు ఆశ్వీర్య తదియ శుభదినాన దుర్గామాత దర్శనార్థం సిద్ధం చేయడం జరిగిందని శాంతినగర్ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ ఉప్పల గురునాథం వివరించారు. మంగళవారం పూజా కార్యక్రమంలో కమిటీ సభ్యులు వీర్లపాటి వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి దంపతులు పాల్గొనగా, ఈ నిత్యాన్నదానేశ్వరి అలంకారంలో ఉన్న దుర్గమ్మను దర్శించిన వారికి మేధాశక్తి కలుగుతుందని, ఈ తల్లిని ధ్యానిస్తే ధన, ధాన్య, ఐశ్వర్య సిద్ధి కలుగుతుందని కమిటీ సభ్యులు గుండా రమేష్, తల్లాడ వెంకటేశ్వర్లు, నూనె యుగంధర్, ఉప్పల దినేష్, జనార్ధన్, సంతోష్ లు తెలుపగా పూజ అనంతరం మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని మంగళహారతులతో దేవిని స్తుతించారు.

మంజుల మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

*** మేయర్ మూడ్ గణేష్**



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం :విద్యార్థి, ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న మంజుల అకాల మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని కార్పొరేషన్ మేయర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మూడ్ గణేష్ అన్నారు. సిపిఐ (ఎమ్మెల్) న్యూ డెమోక్రసీ పట్టణ నాయకురాలు, జర్నలిస్టు మంజుల అనారోగ్యంతో మృతిచెందగా, ప్రజలు, పార్టీ శ్రేణుల సందర్శనార్థం ఆమె భౌతికకాయాన్ని స్థానిక ఐఎఫ్టీయూ కార్యాలయంలో ఉంచారు. మంగళవారం ఐఎఫ్టీయూ కార్యాలయానికి చేరుకున్న మేయర్ మూడ్ గణేష్ ఆమె భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ పిడిఎస్ యు లో సుదీర్ఘకాలం పనిచేసి విద్యార్థి సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన నిబద్ధత గల వ్యక్తి మంజుల అని కొనియాడారు. విద్యార్థి ఉద్యమాల నుంచి జర్నలిస్టుగా, ప్రజా ఉద్యమ నేతగా ప్రజల పక్షాన నిలిచి గళమెత్తారని గుర్తుచేసుకున్నారు. ఆమె ఆమె భర్త, జర్నలిస్టు జంపన్నకు, వారి కుమారుడికి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

ధార్మిక పరిరక్షణకు, ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలి

: బీజేపీ నేతలు



ఆసిఫాబాద్, (ప్రజా స్ఫూర్తి):కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కార్యాలయంలో బీజేపీ ఎండోమెంట్ (ధార్మిక) సెల్ నూతన కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. బీజేపీ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, ఎండోమెంట్ జిల్లా కన్వీనర్ పసునూరి తిరుపతి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర కన్వీనర్ సూర్య ప్రకాష్, రాష్ట్ర జాయింట్ కన్వీనర్ మల్లేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను నాయకులు శాలువాతో సత్కరించిన అనంతరం, నూతనంగా నియమితులైన మండల, జిల్లా కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి సనాతన ధర్మ పరిరక్షణకు, ఆలయాల అభివృద్ధికి మరియు ధార్మిక కార్యక్రమాల విస్తరణకు ప్రతి ఒక్క కార్యకర్త నిబద్ధతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, ధార్మిక సెల్ ప్రతినిధులు, వివిధ మండలాల కన్వీనర్లు , పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

వలిగొండ, ప్రజాస్ఫూర్తి: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన వలిగొండ మండల పరిధిలోని పల్లెర్ల స్టేజి వద్ద జరిగింది స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.....మంగళవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో మండ్రాయి గ్రామానికి చెందిన దారావత్ చందర్ తనసోదరుడు చందు తో కలిసి మోటార్ సైకిల్ పై కూలీ పనుల కోసం వలిగొండ మండల పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి వెళ్తుండగా అతివేగంగా నడుపుతూ పల్లెర్లసమీపంలో బ్రేకు ఫీకొట్టడంతో చందర్ 42 అక్కడికక్కడే మృతి చెందాడు బైక్ నడుపుతున్న చందుకు గాయాలు కావడంతో వలిగొండలోని రేణుక దేవి ఆసుపత్రికి తరలించగా అక్కడే చికిత్స పొందుతున్నాడు మృతుడి భార్య ధరావత్ యాకమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు

రాహుల్ గాంధీపై అసత్య ప్రచారం మానుకోవాలి

*** ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.**

హైదరాబాద్/జనగామ,ప్రజాస్ఫూర్తి : లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాం ధీపై బీజేపీ అసత్య ప్రచారం చేస్తోందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమా ర్ రెడ్డి ఆగ్ర హం వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీ చేపట్టిన జనహిత యా త్రకు ప్రజ ల నుంచి వస్తున్న ఆదరణను చూసి త ట్టుకోలేక నే బీజేపీ దుష్ప్రచారానికి ది గుతోందని ఆరోపించారు. కర్ణాటక ము ఖ్యమంత్రి డీకే శివకుమార్ ను రాహుల్ గాంధీ భద్ర తా సిబ్బంది తోసేశారంటూ చేస్తున్న ప్ర చారం నిరాధారమని ఆయ న పేర్కొన్నా రు. రాహుల్ గాంధీ యా త్ర లో కాంగ్రెస్ పాలిత రా ష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇండియా కూటమి నేతలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపా రు. కర్ణాటక బీజేపీ తో పాటు ఆ పార్టీ సోషల్ మీడియా విభాగం అసత్య ప్రచారాలు, అనవసర రాజకీయ విమ ర్శలు మానుకోవాలని ఎం.పీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హితవు పలికారు.

గురు పూజోత్సవంలో మెరిసిన నూకల గీతారెడ్డి

*** డిప్యూటీ సీఎం చేతుల మీదుగా ఉత్తమ్ పురస్కారం**



హైదరాబాద్,ప్రజాస్ఫూర్తి: జీ తెలుగు ఆధ్వర్యంలో జరిగిన గురు వందనం కార్యక్రమంలో ఏ ఐ ఎ ఫ్టీ వో జా తీ య ఉపాధ్యక్షులు, పిఆర్టియు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నూకల గీతారెడ్డి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారం స్వీకరించారు. ఉపాధ్యాయ రంగంలో ఆమె అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్, వివిధ పార్టీల రాజకీయ నాయకులు. పాల్గొన్నారు.

పొనుగోడులో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం



గరిడేపల్లి,ప్రజాస్ఫూర్తి: సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో గెల్లి లచ్చయ్య గేటు సమీపంలో శ్రీ కనకదుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 23వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సాముల శ్రీనివాస్ రెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయులు అందె సత్యనారాయణ, ఉపసర్పంచ్ జోగు అరవింద్ రెడ్డి ,మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ కటకం లక్ష్మీనారాయణలు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.ఈ మహా అన్నదాన కార్యక్రమంలో శ్రీ కనకదుర్గ ఉత్సవ కమిటీ సభ్యులు, పొనుగోడు గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అందరి సహకారంతో అన్నదాన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

గజలక్ష్మి అలంకారంలో పద్మావతి అమ్మవారి దర్శనం

ప్రజాస్ఫూర్తి, కాప్రా:కుషాయిగూడలోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు పద్మావతి అమ్మవారు గజలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు పొందుతూ మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సప్పిడి వెంకట్ రెడ్డి, శ్రీ విద్య, శ్రీ మహాలక్ష్మి, కనిష్క్ రెడ్డి, శివ రెడ్డి, జ్యోతి, వేణుగోపాల చార్యులు తదితరులు పాల్గొన్నారు.

మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు అండగా నిలుస్తున్న జడ్పీ సీఈవో

*** ఉద్యోగుల సంఘం కృతజ్ఞతలు**



ప్ర జా స్ఫూ ర్తి , కొత్తగూడెం :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: దసరా పండుగ సందర్భంగా జెడ్పి సీఈవో బి. నాగలక్ష్మి పంచాయతీరాజ్ శాఖలో ఉద్యోగులుగా పనిచేస్తూ మరణించిన ముగ్గురు ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద ఆఫీస్ సబార్డినేట్లుగా ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షులు పులికంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎన్నో సంవత్సరాలు సేవలందించి మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు న్యాయం జరిగేలా కారుణ్య నియామకాలను త్వరితగతిన చేపట్టడం అభినందనీయమని , ఉద్యోగ నియామకాలకు సంబంధించిన ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకుండా, అర్హులైన కుటుంబ సభ్యులకు సకాలంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చొరవ చూపుతున్న జడ్పీ సీఈఓ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువు నాలుగో తరగతి ఉద్యోగులతో పాటు కారుణ్య నియామక పత్రాలు అందుకుంటున్న వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

భక్తుల భద్రత గాలికి

*** బాసర ఆలయా అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం**



ప్రజాస్ఫూర్తి,భైంసా:బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానంలో శారదీయ దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుండగా, మరోవైపు చేపడుతున్న అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. కనీస భద్రతా చర్యలు చేపట్టకపోవడంతో భక్తులు, వాహనదారులు, స్థానిక వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై దుమ్ము... భక్తులకు ఇబ్బందులు[అభివృద్ధి పనుల్లో భాగంగా రహదారులపై ట్యాంకర్లతో నీటిని చల్లాల్సి ఉన్నప్పటికీ, కాంట్రాక్టర్లు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.దీంతోరహదారులపై దుమ్ము, ధూళి విపరీతంగా వ్యాపిస్తోంది. ఆలయానికి వచ్చే భక్తులతో పాటు రహదారి పక్కన వ్యాపారాలు నిర్వహించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజూ ఇదే పరిస్థితి కొనసాగుతున్నా సంబంధిత కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోకపోవడం పై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. టిప్పర్ల నుంచి రాళ్లు పడితే ప్రమాదమే! నిర్మాణ పనులకు సంబంధించిన బండరాళ్లను టిప్పర్లలో తరలిస్తున్నప్పటికీ, కొన్ని వాహనాలకు వెనుక డోర్లు లేకపోవడం ప్రమాదకరంగా మారుతోంది. ప్రయాణ సమయంలో రాళ్లు రోడ్డుపై పడితే వెనుక నుంచి వచ్చే ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది.భక్తుల రాకపోకలు ఎక్కువగా ఉండే సమయంలో ఇలాంటి నిర్లక్ష్యమే ప్రమాదాలకు దారితీసే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. పది అడుగుల లోతులో గుంతలు.. రక్షణ చర్యలు ఏవీ? ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన సుమారు పది అడుగుల లోతులో పునాదుల కోసం గుంతలు తవ్వారు. అయితే, భక్తులు ప్రమాదవశాత్తు గుంతల్లో పడకుండా బారికేడ్లు ఏర్పాటు చేయడం, హెచ్చరిక బోర్డులు ఉంచడం వంటి కనీస రక్షణ చర్యలు చేపట్టలేదనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు ఈ మార్గంలో ప్రయాణించే సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉందని భక్తులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించాలి.. ప్రమాదాలు జరగకముందే చర్యలు తీసుకోవాలి దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో అభివృద్ధి పనులు చేపట్టే కాంట్రాక్టర్లు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని భక్తులు అంటున్నారు. రహదారులపై నీళ్లు చల్లడం, టిప్పర్లకు సరైన భద్రతా ఏర్పాట్లు చేయడం, లోతైన గుంతల చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తక్షణమే చేపట్టాలి. ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే, ముందుగానే ప్రమాదాలను నివారించడం పై అధికారులు దృష్టి సారించాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి అడ్డుకట్ట వేసి, భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

21 నుంచి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు

*** 23లోగా పోటీలకు ఎంట్రీలు ఇవ్వాలి: ఎస్పీ సంకీర్త్**



జయశంకర్ భూపాలపల్లి, (ప్రజాస్ఫూర్తి):పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం, ఫ్లాగ్ డే సందర్భంగా ఈ నెల 21 నుంచి 31 వరకు జిల్లావ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్‌లు, సిబ్బంది, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, యువతకు షార్ట్ ఫిల్మ్, ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణ, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి అంశాలపై వ్యాసరచన పోటీలు ఉంటాయని తెలిపారు. షార్ట్ ఫిల్మ్ మూడు నిమిషాలకు మించకూడదని, మూడు ఫొటోలు సమర్పించాలని సూచించారు. ఆసక్తి గలవారు ఈ నెల 23వతేదీ సాయంత్రంలోగా జిల్లా స్పెషల్ బ్రాంచ్ కార్యాలయంలో ఎంట్రీలు అందజేయాలన్నారు.అమరవీరుల కుటుంబాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతోపాటు రక్తదాన శిబిరాలు, మోటార్ సైకిల్ ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 21న జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో స్మృతి పరేడ్ నిర్వహించి అమరవీరులకు నివాళులర్పించనున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.

బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి :హత్యకు గురైన బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి అండగా ఉంటామని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. ఇటీవల హత్యకు గురైన యువకుడి కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూడల స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగలు పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... నేరడిగొండ మండలం బుగ్గారం గ్రామానికి చెందిన దళిత మాదిగ యువకుడు నాతరి సతీష్ ను (25) జూన్ 17న ఓ వర్గానికి చెందిన నలుగురు మరో ఇద్దరు యువకులు కుల వివక్షతతో నమ్మించి పథకం ప్రకారం తీసుకెళ్లి అత్యంత కిరాతకంగా దారుణంగా హత్య చేసి, బోథ్ మండలంలోని కరత్వాడ ప్రాజెక్టులో శవాన్ని పడేశారని అన్నారు. దర్యాప్తు చేసిన పోలీసు అధికారులు విచారణ అనంతరం వారిపై హత్య, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, చీటింగ్, నిందితులు ఉద్దేశపూర్వకంగా చంపిన విధానంపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి వారిని రిమాండ్ తరలించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఘటన జరిగి సుమారు నాలుగు నెలలు గడుస్తున్నా, బాధిత కుటుంబం శోకసంద్రంలో ఉన్నా, ఆ కుటుంబాన్ని ఇప్పటివరకు చట్టపరంగా ఆ కుటుంబానికి అండగా నిలవాల్సిన అధికారులు ఇప్పటివరకు స్పందించకుండా నిర్లక్ష్యం వహించడం బాధాకరం అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో జిల్లా కలెక్టరు తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి చట్టపరంగా రావలసిన పరిహారం, పునరావాసం, విద్యా, ఉపాధి, అందించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు ఈ ఘటన పై స్పందించకుండా జాప్యం చేసిన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంపూర్ణంగా అండగా ఉంటూ, వారి పక్షాన జిల్లావ్యాప్తంగా ఆందోళనలతో పోరాటం చేస్తామని హెచ్చరించారు.పరామర్శించిన వారిలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గజ్జల శంకర్ మాదిగ, కారెం రవి మాదిగ, సంతోష్ మాదిగ, రోడ్డ గంగన్న, అశోకు, సారంగ రవి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పోలీసుల పై దాడి కేసులో 20 అరెస్టు

*** పోలీసుల దాడి, వాహనం ధ్వంసం చేసిన నిందితులు**

*** విలేకరుల సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్**



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి :విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడి చేసి, వారిని నిర్బంధించి, ప్రభుత్వ పోలీసు వాహనాన్ని ధ్వంసం చేసిన ఘటనలో మొత్తం 20 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. సోమవారం ఏడుగురు నిందితులను అరెస్ట్ చేయగా, మంగళవారం మరో 13 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు మంగళవారం స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను వెల్లడించారు.సిరికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారుపేట గ్రామంలో అక్టోబర్ 10వ తేదీ ఉదయం గంజాయి కేసు దర్యాప్తులో భాగంగా వెళ్లిన పోలీసు సిబ్బందిపై ఈ దాడి జరిగింది. సిరికొండ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 90/2026, ఎన్డిపిఎస్ చట్టం కింద ఉన్న గంజాయి కేసు దర్యాప్తు నిమిత్తం ఇచోడా సీఐ సీహెచ్. రమేష్, కానిస్టేబుల్ బత్తుల శివప్రసాద్‌తో పాటు మరో ముగ్గురు పోలీసు సిబ్బంది ప్రభుత్వ పోలీసు వాహనంలో బంగారుపేట గ్రామానికి వెళ్లారు.గంజాయి కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన నేపథ్యంలో, కొందరు వ్యక్తులు గుంపుగా ఏర్పడి పోలీసులపై దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసు వాహనంపై రాళ్లు రువ్వడంతో పాటు, పోలీసు సిబ్బందిపై కర్రలతో దాడి చేసి గాయపరిచినట్లు, వారిని బలవంతంగా సర్పంచ్ ఇంటికి తీసుకెళ్లి నిర్బంధించినట్లు తెలిపారు.అంతేకాకుండా పోలీసులను చంపుతామని బెదిరించడం, ప్రభుత్వ పోలీసు వాహనాన్ని ధ్వంసం చేయడం, ప్రభుత్వ ఫోన్‌ను ధ్వంసం చేయడంతో పాటు మరో సెల్‌ఫోన్, క్రైమ్ నంబర్ 79/2026కు సంబంధించిన సీడీ ఫైల్‌ను అపహరించినట్లు తెలిపారు.ఈ ఘటనలో కానిస్టేబుల్ బత్తుల శివప్రసాద్ ఎడమ చేతికి ఎముక విరగగా, ఇచోడా సీఐ సీహెచ్. రమేష్ భుజం, వీపు భాగాల్లో గాయాలయ్యాయి. ఏఎస్ఐ రాథోడ్ బలిరామ్ ఎడమ చేయి, తొడ, భుజానికి గాయాలయ్యాయి. ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ భీంరావుకు కుడి చేయి, నడుము భాగాల్లో గాయాలు కాగా, ఏఆర్ కానిస్టేబుల్ గంగారాంకు తలపై రక్తస్రావ గాయమైంది.ఈ కేసులో నిందితులైన 20మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్పీ పేర్కొన్నారు.

*** విధుల్లో ఆటంకం కలిస్తే కఠిన చర్యలు....**

దాడిలో పాల్పడిన ఇతరుల పాత్ర పై దర్యాప్తు కొనసాగుతుందని, దాడిలో పాల్పడిన ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమేనని తెలియజేశారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మాట్లాడుతూ: పోలీసు సిబ్బంది చట్టబద్ధంగా విధులు నిర్వహిస్తున్న సమయంలో వారిపై దాడి చేయడం, విధులకు ఆటంకం కలిగించడం, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని పోలీసులపై దాడులకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని, నేరాల నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్వీక్ సాయి కొట్టే ఐపీఎస్ పాల్గొన్నారు.

కండ్లకోయ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మేడ్చల్,(ప్రజాస్ఫూర్తి): కండ్లకోయ 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో వార్షిక నిర్వహణ పనుల కారణంగా నేడు (అక్టోబర్ 14) బుధవారం ఉదయం 8.30 నుంచి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు గుండ్లపోచంపల్లి విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు.ఈ అంతరాయం వల్ల కండ్లకోయ, సుతారిగూడ గ్రామాలతో పాటు కేవీ రెడ్డి నగర్, మైపీ విల్లాస్, ఆంధమ్ విల్లాస్, సాయిగీత ఆశ్రమం రోడ్డు, పీటీసీ, మై ఫ్లేస్ అపార్ట్‌మెంట్స్, లక్ష్మీ ఇన్‌ఫ్రా, ప్రెస్టీజ్ పార్క్, జయదర్శిని ఎన్‌క్లేవ్, సోమాన్య స్టీల్స్, కార్తీక్ రెడ్డి గోడౌన్లు, ఎగ్‌వుడ్ కంపెనీ, టోల్‌గేట్, సర్వీస్ రోడ్డు, గుబ్బా స్టోరేజీలు, రైల్వే ట్రాక్ రోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది.వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు.

అన్న పూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గాదేవి



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ:శ్రీ దుర్గా దేవి నవరాత్రుల ఉత్సవంలో భాగంగా మంగళవారం మూడవరోజు అన్నపూర్ణదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. రాకిల్స్ కాలనీ రోడ్ నెంబర్ 17 లో, నెలకొల్పిన దుర్గామాత మంటపం ముందు నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి ప్రత్యేక పూజలు చేసి అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.సిఐ ఆదిరెడ్డి ఎస్ఐసైదాబాబు పోలీస్ విభాగము అలాగే వివిధ పార్టీల నాయకులు హాజరైనారు వర్షాలు పడి రైతులు బాగా పంటలు పండించి ప్రజలందరూ కూడా ఆనందంతో సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలను ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు పాల్వాయి రవి, చైర్మన్ రామచంద్ర రెడ్డి, గౌరవాధ్యక్షులు గోవర్ధన చారి, మరి యాదయ్య, సీతారాములు ,ఉపాధ్యక్షులు నల్ల శ్రీనివాసు, ప్రధాన కార్యదర్శి సైలేంద్ర చారి ,గోపాల్ రెడ్డి ,రమేష్ ,స్వామి ,రవి, గోపి, పవన్, నవీను ,శ్రీకాంత్, రాజు, సుదర్శన్ ,సైదులు, శివ ,మాల్యాద్రి ,పరమేశు ,సుధాకర్ ,రాకిల్స్ కాలనీ మహిళలు ,పిల్లలు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన ఎమ్మెల్యే



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : ఆపద సమయంలో మనసున్న మనిషిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తన మానవత్వాన్ని చేతల ద్వారా చాటారు. ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలంలోని జాతర గ్రామం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మోర్లాండి మాజీ సర్పంచ్ తొడసం ఇస్తారీతో పాటు భూర్లపల్లి గ్రామానికి చెందిన మరో వ్యక్తి గాయపడ్డారు.అదే సమయంలో అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రమాదాన్ని గమనించి వెంటనే తన వాహనాన్ని ఆపి, గాయపడిన వారిని పరామర్శించారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా క్షతగాత్రులను ప్రైవేట్ వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు.ప్రజాప్రతినిధిగా తన బాధ్యతను నిర్వర్తిస్తూ, ఆపదలో ఉన్నవారికి తక్షణ సహాయం అందించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మానవతా దృక్పథంపై స్థానికులు అభినందనలు వ్యక్తం చేశారు.

నేడు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ మేళా

*** వ్యాపారులకు ఇదే మంచి అవకాశం.**

జనగామ,ప్రజాస్ఫూర్తి : జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకుల కోసం బుధ వారం ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్,రిజిస్ట్రేషన్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సీహెచ్ వినీల్ కుమార్ తెలిపారు.కలెక్టరేట్‌లోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో గల జీ2 గదిలో ఉదయం 11గంటల నుంచి సాయం త్రం 4 గం వరకు ఈ మేళా కొనసాగు తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆహార పరిరక్షణ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఆహార వ్యాపార నిర్వాహకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కొత్తగా ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్లు పొందడంతో పాటు ఇప్పటికే ఉన్న వాటిని రెన్యువల్ చేసుకునేందుకు ఈ మేళాలో అవకాశం ఉంటుందని తెలిపారు.మరిన్ని వివరాల కోసం ఆహార పరిరక్షణ అధికారి 7306335795, గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ 9985820544 నంబర్లలో సంప్రదించాలని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కోరారు.

నూతన ఎస్ఐ భరత్ ను సత్కరించిన సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి


రఘునాధపల్లి: రఘునాధ పల్లి పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్ స్పెక్టర్



గా బాధ్యతలు చేపట్టిన ఎం. భరత్ ను సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మీడియా ఇంచార్జి చింతకింది కృష్ణమూర్తి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరిం చారు.ఈ సందర్భంగా ఎస్ఐ భరత్ మాట్లాడుతూ ప్రజలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని,ప్రజలు తమ సమస్యలతో నేరుగా పోలీస్ స్టేషన్ కు రావచ్చని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు ఎక్కడైనా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు. హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

నారాయణపూర్‌లో విషాదం

: బావిలో పడి యువకుడు మృతి



ఆసిఫాబాద్ జిల్లా, ప్రజా స్ఫూర్తి: రెబ్బెన మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన పల్లె రామయ్య కుమారుడు పల్లె సాయికిరణ్ గ్రామ సమీపంలోని ఓ బావిలో శవమై తేలడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ దారుణ ఘటనపై సమాచారం అందుకున్న రెబ్బెన ఎస్సై వెంకటకృష్ణ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని,మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. అయితే సాయికిరణ్ మృతికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని, ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

మానవసేవయే మాధవసేవ అని తెలిపిన విబి ఫౌండేషన్



ప్రజాస్ఫూర్తి ,జన్నారం:వి బి ఫౌండేషన్ అనాధ ఆశ్రమం కరీంనగర్ వారు, మానవసేవే మాధవసేవ అన్న నానుడికి నిదర్శనంగా నిలిచి నిరూపించారు. అనాదలైన అభాగ్యూలైన వారిని, అక్కున చేర్చుకునే సహాయంలో భాగంగా జన్నారం గ్రామానికి చెందిన ఎండి నిజాముద్దీన్ ని ఎవరూలేరని అనాధగా ఉన్నాడన్నా సమాచారం తెలుసుకొని ఆయన ను గుర్తించి వారి ఆశ్రమంలో చేర్చుకునేందుకు,వివి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీపెల్లి వీరమాధవ్ స్వయంగా జన్నారంకు వచ్చి నిజామోద్దీన్ ని మంగళవారం వచ్చి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ప్రజలు రాజకీయ నాయకులు వివి ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన్నారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజ్మీర నందునాయక్, జన్నారం మాజీ ఉప సర్పంచ్ జంగం రవి, నాయకులు ఎండి కుత్బొద్దిన్, కొండాపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చైల్డ్ పోర్నోగ్రఫీపై పోలీసుల ప్రత్యేక నిఘా



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి :చైల్డ్ పోర్నోగ్రఫీ వీడియోలు వీక్షించడం, సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడం, షేర్ చేయడం వంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని బోథ్ సీఐ డి. గురుస్వామి హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర సైబర్ టీం సహకారంతో ఇలాంటి కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచి, నిందితులను గుర్తించి కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. బోథ్ సర్కిల్ పరిధిలో ఇప్పటివరకు నాలుగు కేసులు నమోదు కాగా, బజార్హత్నూర్‌లో ముగ్గురిపై, బోథ్‌లో ఒకరిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.ప్రజలు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల ఆన్‌లైన్ వినియోగంపై పర్యవేక్షణ ఉంచాలని, ఇలాంటి ఘటనలు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

గుండెపోటుతో యువకుడి అకాల మరణం

*** అనాథలైన చిన్నారులు**

చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జెరిపోతుల కుమార్ (34) గుండెపోటుతో అకాల మరణం చెందారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కుమార్ బతుకుదెరువు నిమిత్తం కరీంనగర్ లో ఎలక్ట్రిషన్ కూలీగా జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి భార్యతో పాటు ఇద్దరు పసిపిల్లలు ఉన్నారు. ఒక కుమార్తె (04), ఒక కుమారుడు (02) ఉన్నారు. సోమవారం రాత్రి ఇంట్లో ఉండగా తీవ్ర అస్వస్థతకు గురికావడం తో అస్వత్రికి తరలించగా మంగళవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అందరితో కలుపుగోలుగా ఉండే కుమార్ మరణాన్ని ఆయన స్నేహితులు, గ్రామస్థులు జీర్ణించుకోలేకపోతున్నారు.

బాసర ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి

*** గోదావరి పుష్కరాల పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి**

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజాస్ఫూర్తి, భైంసా:బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణ పనులను వేగవంతం చేసి, ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. రానున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా చేపడుతున్న పనులను నాణ్యతా ప్రమాణాలతో గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. మంగళవారం బాసరలో పర్యటించిన కలెక్టర్, ముందుగా శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో చేపట్టిన నిర్మాణాలకు సంబంధించిన వ్యర్థాలను జాగ్రత్తగా తొలగించాలని సూచించారు. ఆలయ నిర్మాణ పనులన్నీ నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పనులను పర్యవేక్షిస్తూ, నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం రానున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.గోదావరి నది తీరంలోని పుష్కర ఘాట్లను పరిశీలించి, భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని, వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.పుష్కరాల పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో ఆర్ అండ్ బీ, నీటిపారుదల శాఖల ఈఈలు సుభాష్, అనిల్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, ఆలయ ఈవో అంజనా దేవి, తహసీల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్యాన్ని సాధించే వరకు నిరంతరం శ్రమించాలి

: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి :పక్క ప్రణాళికలతో లక్ష్యాన్ని సాధించే వరకు నిరంతరం శ్రమించాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో మంగళవారం ఎస్సై, కానిస్టేబుల్ శిక్షణ అభ్యర్థులకు స్టడీ మెటీరియల్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఐఎఫ్పి ప్యానెల్, వాటర్ ప్లాంట్‌లను ఆయన ప్రారంభించారు. అనంతరం స్టడీ సర్కిల్ శిక్షణతో కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన అభ్యర్థి ఉమ భారతిని శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా హాజరవుతూ, అదే ఎనర్జీ మూమెంటమ్‌ను మెయింటైన్ చేయాలని సూచించారు.ఎస్సై,కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షను ప్రతి ఒక్కరూ సాధించడంతో పాటు, ఫిజికల్ ఈవెంట్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. పోలీసు శాఖ సహకారంతో మంచి శిక్షణ పొందాలని, కేవలం ఎక్కువ కంటెంట్ చదవడం కంటే లిమిటెడ్ కంటెంట్‌ను పదే పదే రివిజన్ చేయడం, ప్రీవియస్ ఇయర్ మోడల్ క్వశ్చన్ పేపర్లను ప్రాక్టీస్ చేయడం ద్వారానే విజయం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన అన్ని సదుపాయాలను కల్పిస్తున్నామని ప్రతి ఒక్కరు విజేతలుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సోనియా, బీసీ, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్లు ప్రవీణ్, రమేష్, అధ్యాపకులు, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహం దెబ్బతినడానికి కోతులే కారణం

*** మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్**





ప్రజాస్ఫూర్తి,మెదక్‌జిల్లా:మంగళవారం తెల్లవారుజామున సుమారు 4:30 గంటల సమయంలో మెదక్ పట్టణంలోని వెల్‌కమ్ బోర్డు వద్ద ఉన్న సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహం కోతులు పట్టుకొని ఊగడం వల్ల దెబ్బతిన్నట్లు విచారణలో వెల్లడైందని మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్ తెలిపారు.విగ్రహం దెబ్బతిన్న విషయం పోలీసుల దృష్టికి వచ్చిన వెంటనే ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో విచారణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలను సేకరించి పరిశీలించడంతో పాటు, ఘటనను ప్రత్యక్షంగా చూసిన ఇద్దరు మహిళల నుంచి వివరాలు సేకరించినట్లు పేర్కొన్నారు.సీసీ కెమెరాల దృశ్యాలు, ప్రత్యక్ష సాక్షుల వివరాలను పరిశీలించిన అనంతరం విగ్రహం దెబ్బతినడానికి కోతులే కారణమని నిర్ధారణకు వచ్చినట్లు మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ వెల్లడించారు.

కలెక్టరేట్‌లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో దసరా పండుగను పురస్కరించుకుని మంగళవారం బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఐడీఓసీ సిబ్బంది, రెవెన్యూ శాఖ, పౌరసరఫరాల శాఖ రేషన్ షాపు డీలర్లు, అన్ని సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాల మధ్య సాగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ముఖ్య అతిథులుగా హాజరై బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఐడీఓసీ ప్రాంగణంలో వివిధ రకాల రంగురంగుల పుష్పాలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. పూలతో ఆకర్షణీయంగా అలంకరించిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. మహిళా ఉద్యోగులు భక్తిశ్రద్ధలతో బతుకమ్మకు పూజలు నిర్వహించి, పూలు సమర్పిస్తూ సంప్రదాయాలను పాటించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు సంప్రదాయ బతుకమ్మపాటలు పాడుతూ బతుకమ్మల చుట్టూ చేరి ఉత్సాహంగా ఆడిపాడారు. తెలంగాణ ఆడపడుచుల ఐక్యత, ఆత్మీయత, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా వేడుకలు కొనసాగాయి. వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. పూల అలంకరణలు, సంప్రదాయ పాటలు, ఆటపాటలతో ఐడీఓసీ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి, డీపీఓ అనూష, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, ఐడీఓసీ మహిళా ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పౌరసరఫరాల శాఖ రేషన్ షాపు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

వినాయక్ నగర్‌లో దుర్గామాత పూజకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి ఆహ్వానం



మల్కాజిగిరి,ప్రజాస్ఫూర్తి: వినాయక్ నగర్‌లో నవదుర్గా అసోసియేషన్ ,జై జవాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న దుర్గామాత పూజా కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి మంగళవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి, దుర్గామాత పూజా కార్యక్రమ వివరాలను తెలియజేస్తూ వేడుకకు ఆహ్వానించారు.ఈ ఆహ్వాన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ 185వ డివిజన్ అధ్యక్షుడు తులసి సురేష్ మాదిగ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహమ్మద్ ఇమ్రాన్ భాయ్, సీనియర్ నాయకురాలు పద్మ అమ్మ, సీనియర్ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్ కు సిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రం

*** ఎస్సై కి శుభాకాంక్షలు తెలియజేస్తున్న మండల ప్రజలు..**



చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి: కరీంనగర్ జిల్లా చిగురుమామిడి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పర్యవేక్షణ, ఇది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్ కు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం చేతుల మీదుగా ప్రత్యేక ప్రశంస పత్రాన్ని అందుకున్నారు, కరీంనగర్ పోలీస్ కమిషనరేట్లో జరిగిన ఒక కార్యక్రమంలో సిపి ఆయనను సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సై జగదీశ్వర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో మరింత బాధ్యతాయుతంగా పనిచేసినందుకు ఈ గుర్తింపు ఎంతో స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందిస్తామని చెప్పారు. ఈ గౌరవం దక్కడం పట్ల చిగురుమామిడి పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఎస్సై జగదీశ్వర్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

జిల్లాలో నేరాలకు చెక్

ఉక్కుపాదం మోపుతాం

ఎస్పీ డా. శబరీష్



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:జిల్లాలో నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్ అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీసు కార్యాలయంలో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.రాత్రి గస్తీని ముమ్మరం చేసి,విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజల్లో భద్రతా భావం పెంచాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా,విక్రయాలపై నిఘా పెంచి, అవసరమైన చోట్ల కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించాలన్నారు. దొంగతనాల కేసులను త్వరితగతిన ఛేదించి,చోరీ సొత్తు రికవరీ చేయాలని, పెండింగ్ కేసులు, మిస్సింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. దుర్గామాత విగ్రహాల ప్రతిష్ఠాపన,నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట బందోబస్తు చేపట్టాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

భూముల రీ సర్వేతో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

*** రీ సర్వే ప్రక్రియలో రైతుల సహకారం అవసరం**

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజాస్ఫూర్తి, భైంసా: భూముల రీ సర్వే ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించడంతో పాటు, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం తానూరులో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులను సర్వే పురోగతి, చేపడుతున్న చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు.రీ సర్వే నిర్వహించే ముందు సంబంధిత రైతులందరికీ ముందస్తుగా సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహిస్తూ, ఎలాంటి వివాదాలకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. సర్వే బృందంలోని సిబ్బంది అందరూ విధిగా పాల్గొని, నిర్దేశించిన గడువులోగా రీ సర్వేను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.అనంతరం రైతులతో మాట్లాడిన కలెక్టర్, భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం భూముల సర్వే, రీ సర్వే ప్రక్రియను చేపడుతోందని తెలిపారు. సర్వే సమయంలో సంబంధిత భూముల రైతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, తమ భూములకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలియజేయాలని సూచించారు. రీ సర్వే ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా పూర్తయ్యేందుకు రైతులు అధికారులకు సహకరించాలని కోరారు.ఈ పరిశీలనలో తహసీల్దార్ మహేంద్రనాథ్, సర్వేయర్ కిషన్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బెల్లంపల్లి ఏరియాలో ఘనంగా బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలు

: జిఎం రమేష్

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, (ప్రజాస్ఫూర్తి):సింగరేణి బెల్లంపల్లి ఏరియా ఆధ్వర్యంలో బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.రమేష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ విభాగాల అధిపతులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 16న సాయంత్రం 6 గంటల నుండి గోలేటి సింగరేణి హైస్కూల్ మైదానం, మాదారం



రామాలయ ప్రాంగణాల్లో బతుకమ్మ వేడుకలు వైభవంగా జరుగుతాయని తెలిపారు. అలాగే 15వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా అత్యంత అందంగా అలంకరించిన బతుకమ్మలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు మరో 10 ఉత్తమ బతుకమ్మలకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామన్నారు. సాంస్కృతిక, క్రీడా పోటీల్లో పాల్గొన్న మహిళలకు మొత్తం 150 వరకు బహుమతులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వేడుకల్లో కార్మికులు, పౌరులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డీజీఎం (ఐఈ) ఉజ్వల్ కుమార్ బెహరా, ఏరియా ఇంజనీర్ వీరన్న, డీజీఎం (పర్సనల్) డి. కిరణ్ బాబు, ఎస్ఓ టు జిఎం స్వామి రాజు, ఖైరిగూడ మేనేజర్ జె. శంకర్, ఫైనాన్స్ మేనేజర్ మామిడి రవికుమార్, సివిల్ ఎస్ఈ శ్రీధర్, సీనియర్ పిఓలు ఎం. శ్రీనివాస్, డి.ప్రశాంత్, ఐటీ హెచ్ఓడీ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా 'ప్రారంభ్ 2K26' స్వాగత వేడుకలు



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా :పొన్నేకల్‌లోని శ్రీ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ లో నూతనంగా ఇంజినీరింగ్ విద్యలోకి అడుగుపెట్టిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ 'ప్రారంభ్ 2K26' పేరుతో స్వాగత వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జైరాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ జిల్లా మేనేజర్ దినేష్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటాచలపతి పాల్గొని జ్యోతి ప్రజ్వలన తో ఈ కార్యక్రమం ప్రారంభం చేసారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ జైరాం మాట్లాడుతూ విద్యార్థులు ఇంజినీరింగ్ విద్య ప్రాధాన్యతను తొలి సంవత్సరం నుంచే గుర్తించి, తమ భవిష్యత్తుకు పటిష్టమైన పునాది వేసుకోవాలని సూచించారు. నాలుగేళ్ల ఇంజినీరింగ్ విద్యను ప్రణాళికాబద్ధంగా అభ్యసిస్తూ, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఉన్నత విద్య కోసం కళాశాలలకు పంపిస్తున్నారని, వారి ఆశయాలను నెరవేర్చే బాధ్యత విద్యార్థులపై ఉందని పేర్కొన్నారు. విద్యతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించి మెరుగైన ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. టాస్క్ జిల్లా మేనేజర్ దినేష్ మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో వేగంగా చోటుచేసుకుంటున్న మార్పులు విద్యార్థులకు అనేక అవకాశాలతో పాటు కొత్త సవాళ్లను కూడా తీసుకువస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటాచలపతి, కళాశాల డీన్ అకాడమిక్స్ డాక్టర్ సుదర్శన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, ట్రైనింగ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్ వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్తీ మాంసంపై అధికారుల కొరడా.. పాడైపోయిన మాంసం సీజ్

* గుంతలో పూడ్చిపెట్టిన మున్సిపల్ అధికారులు..
* నాణ్యత లేని మాంసం విక్రయిస్తే కఠిన చర్యలు.



జనగామ, ప్రజాస్ఫూర్తి : మున్సిపాలిటీ పరిధిలో ప్రజారోగ్య పరిరక్షణలో భాగం గా అధికారులు నిర్వహించిన తనిఖీల్లో పాడైపోయిన మాంసం బయటపడింది. ప్రజల ఆరో గ్యానికి హాని కలిగించే ఈ మాంసాన్ని అధికారులు వెంటనే సీజ్ చేసి, తమ పర్యవేక్షణలో గుంతలో పూ డ్చిపెట్టారు. మాంసం విక్రయించే దుకా ణదారులు తప్పనిసరిగా పరిశుభ్రత పా టించాలని, నాణ్యత లేని లేదా పాడైపో యిన మాంసాన్ని విక్రయిస్తే కఠిన చర్య లు తీసుకుంటామని మున్సిపల్ అధికా రులు హెచ్చరించారు. ప్రజారోగ్యానికి భంగం కలగకుండా మాంసం దుకాణా ల నిర్వాహకులు నిబంధనలు పాటిం చాలని సూచించారు.

ఫార్మ్ పాండ్స్ తో రైతులకు ఎంతో ప్రయోజనం

: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ, ప్రజాస్ఫూర్తి : ఫార్మ్ పాండ్స్ నిర్మాణం తో రైతులకు సాగునీటి కొరత తీరడంతో పాటు భూగర్భ జలాల పెరు గుదలకు దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం స్టేషన్ ఘన్‌పూర్ మండ లం రంగరాయగూడెం గ్రామంలో వీబీజీ రామ్ జీ పథకం కింద చేపట్టిన ఫార్మ్ పాండ్స్ నిర్మాణ పనులను కలెక్టర్ తని ఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్మాణాలు ప్రభుత్వ భూముల్లో చేపడుతున్నారా, రైతుల సొంత భూముల్లో చేపడుతు న్నారా అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.పనులకు హాజ రవుతున్న కూలీల సంఖ్య, వారికి చెల్లి స్తున్న రోజువారీ వేతనాల పై ఆరా తీశా రు. గ్రామానికి చెందిన రైతు ఎల్లగౌడ్ త న పొలంలో నిర్మించుకున్న ఫార్మపౌండ్ ను పరిశీలించి,దాని వల్ల కలిగిన ప్రయో జనాలను అడిగి తెలుసుకున్నారు. బో రులో సరిపడా నీరు అందుబాటులో ఉండటంతో పాటు బావిలో నీటి కొరత తగ్గి, నీటిమట్టం పెరిగిందని రైతు వివ రించారు. తన పొలంలో వరి సాగు చే స్తున్నట్లు,పండించిన ధాన్యాన్ని కొనుగో లు కేంద్రాల్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఫార్మ్ పాండ్స్ పొడవు,వెడ ల్పు, లోతు వివరాలను తెలుసుకున్న కలెక్టర్, నిబంధనల ప్రకారం నిర్దిష్ట కొల తలతో నిర్మాణాలు చేపట్టాలని అధికా రులకు సూచించారు. తవ్వకాల ద్వారా వెలువడే మట్టిని గుంతలకు దూరంగా వేయాలని, లేకపోతే వర్షాల సమయం లో మట్టి తిరిగి గుంతల్లో చేరే అవకాశం ఉంటుందని కూలీలకు వివరించారు. రై తుల పొలాల్లో ఫార్మ్ పాండ్స్ నిర్మాణాల కు ప్రాధాన్యతనిస్తూ, వాటి ప్రయోజనా ల పై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించా రు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకా శాలు కల్పించి, వ్యవసాయం పై ఆధార పడిన కుటుంబాలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం వీబీజీ రామ్ జీ పథకాన్ని అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. వర్షపు నీటి ని నిల్వ చేసుకో వడం ద్వారా భూగర్భ జలాలు పెరగ డం తోపాటు రైతులకు పంటల సాగు లో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొ న్నారు. ఫార్మ్ పాండ్స్ నిర్మాణ లక్ష్యాల ను నిర్దేశిత సమయంలో పూర్తి చేసేం దుకు అధికారులు సమన్వయంతో కృ షి చేయాలని సూచించా రు. ఈ తనిఖీ లో డీఆర్‌డీఓ భాస్కర్, అదనపు డీఆర్ డీఓ పి.సూరి, ఎంపీడీఓ విజయశ్రీ, తది తర సంబంధిత అధికారులు పాల్గొన్నా రు.

సూర్యాపేటకు మంజూరైన బుల్లెట్ రైలును అడ్డుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: గత 61 రోజులుగా బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిరంతరాయంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు భారతీయ జనతా పార్టీ తన సంపూర్ణ మద్దతును కొనసాగిస్తోంది. ఈ ఉద్యమంలో బీజేపీ శ్రేణులు దీక్షా శిబిరంలో కూర్చుని రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిపై నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం దీక్షా కార్యక్రమంలో చివ్వెంల మండల పార్టీ అధ్యక్షులు మాధవరపు అనిల్ రావు ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి నిరాహార దీక్షకు కూర్చున్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, సూర్యాపేట మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై. దీక్షలో కూర్చున్న చివ్వెంల మండల నాయకులకు ఆయన పూలమాలలు వేసి సంఘీభావం ప్రకటించారు.ఈసందర్భంగాసంకినేని వెంకటేశ్వరరావు సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సూర్యాపేట జిల్లా ప్రజల పట్ల అవలంబిస్తున్న పక్షపాత, నిరంకుశ వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్రప్రభుత్వం మొదటరూపొందించిన



ఒకటి, రెండు అలైన్‌మెంట్ల ప్రకారం బుల్లెట్ ట్రైన్ మార్గం జాతీయ రహదారి 65 కి సమాంతరంగా చౌటుప్పల్, సూర్యాపేట, కోదాడ మీదుగా వెళ్ళాల్సి ఉంది. దీని ప్రకారం సూర్యాపేటకు స్టేషన్ కూడా మంజూరైంది. కానీ, ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా సూర్యాపేటను నిర్వీర్యం చేయడానికి, రూటును మార్చి మూడవ ప్రతిపాదనను (ఫ్యూచర్ సిటీ, హలియా, వాడపల్లి మీదుగా) కేంద్రానికి పంపి సూర్యాపేట ప్రజల నోటికాడి కూడును లాగేసుకుంటోందని, రాష్ట్ర ప్రభుత్వ పెద్దల రియల్ ఎస్టేట్ లాభాల కోసమే అలైన్మెంట్ నూ మారుస్తున్నారని విమర్శించారు. ఈ అలైన్‌మెంట్ మార్పుపై కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక అధికార పార్టీ నాయకులు తమ వైఖరిని తక్షణమే స్పష్టం చేయాలి. సూర్యాపేట ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా వ్యవహరిస్తే, రాబోయే గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు, నిరుద్యోగులు, విద్యావంతులు కాంగ్రెస్ పార్టీకి ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. రిలే నిరాహార దీక్షలో జిల్లా కౌన్సిల్ సభ్యులు పేర్వాల లక్ష్మణరావు, జిల్లా నాయకులు జంపాల వెంకన్న, రమావత్ మంగ్తా నాయక్, వీరన్న నాయక్, దారావత్ బాలు నాయక్, షేక్ జానీ బాషా, బిట్టు నాగరాజు, మండల నాయకులు దొంగరి అంజయ్య, పగిళ్ల జానయ్య, పెద్దపోలు వీరేందర్, పటాన్ పాషా, అశోక్, గన్నోజు భరత్, రవి నాయక్, ఉపసర్పంచ్ పలస వెంకన్న, కరుణాకర్, ముఖ్య నాయకులు ఉన్నారు

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్ర అన్యాయం

* ఏఐటియుసి యర్రగాని కృష్ణయ్య

ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం :సింగరేణి యాజమాన్యం సాధించిన లాభాల నుండి దసరా పండుగ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించే డబ్బులను కనీసం 25 వేలు చెల్లించాలని డిమాండ్ చేయగా, గత సంవత్సరం లాగానే కేవలం 5500 దసరా బోనస్ నిర్ణయించడం సరికాదని ఇది తీవ్రమైన నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వా నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య హెచ్చరించారు. మంగళవారం



నాడు కొత్తగూడెం కార్పొరేట్లో జరిగిన కాంట్రాక్ట్ కార్మికుల నిరసన కార్యక్రమంలో కృష్ణయ్య మాట్లాడుతూ సంస్థ ఉత్పత్తిలో, రక్షణలో, రవాణాలో, లాభాలలో, సేవా రంగాలలో అహర్నిశలు శ్రమించి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను చిన్నచూపు చూడటం సరికాదని విమర్శించారు. దసరా పండుగ సందర్భంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా దుర్మార్గంగా ఉన్నదని, భవిష్యత్తులో కాంట్రాక్టు కార్మికుల నిరసనను, అసంతృప్తిని ఈ ప్రభుత్వం ఎదురుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు అనసూర్య, లక్ష్మి, సారయ్య ,వాసవి, శాంత, పద్మ, నిర్మల, శంకర్, సాగర్, శ్రీను, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కపాస్ కిసాన్ పథకం కింద పత్తి రైతులకు శిక్షణ

ప్రజా స్ఫూర్తి,కూసుమంచి:కూసుమంచి మండలంలోని మునిగేపల్లి, కిష్టాపురం గ్రామాలలో మంగళవారం రైతులకు పత్తి పంటలో చీడపీడలు, తెగుళ్ల నివారణపై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం వైరా శాస్త్రవేత్తలు డాక్టర్ పావని ,డాక్టర్ ఫణిశ్రీ పాల్గొని రైతులకు పత్తి పంటలో వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు పత్తి పంటలో ప్రధానంగా వచ్చే చీడపీడలు, తెగుళ్లను గుర్తించడం, వాటి నివారణ, సమగ్ర సస్యరక్షణ చర్యలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.పత్తి పంటలో చీడపీడలు, తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించి, శాస్త్రీయ పద్ధతుల్లో నియంత్రణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు.



అవసరానికి అనుగుణంగా సిఫారసు చేసిన మందులను మాత్రమే వినియోగించాలని, పంటలో పురుగు మందుల వాడకంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రస్తుతం గులాబీ రంగు పురుగు ఆశించే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించాలని తెలిపారు. అనంతరం పత్తి పంటను సందర్శించి, రైతులకు ప్రతి పంటలో వినియోగించే మొక్క పెరుగుదల నియంత్రకాలు సబ్సిడీలో అందజేశారు.ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త పావని ,ఫణి శ్రీ, కిష్టాపురం గ్రామ సర్పంచ్ సైదులు, మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, ఏఈఓ రవీందర్ ,జానీ బాబా , రైతులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగురాలిపై అత్యాచారం.. నిందితుడికి పదేళ్ల జైలు

* రూ.3 వేల జరిమానా విధించిన కోర్టు

భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి):మానసిక వైకల్యం కలిగిన మహిళపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడు బండి శంకర్ (55) కు పదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.3 వేల జరిమానా విధిస్తూ భూపాలపల్లి ప్రధాన న్యాయమూర్తి జె. జీవన్‌కుమార్ తీర్పు వెలువరించారు. టేకుమట్ల మండలం మందలోరిపల్లి గ్రామానికి చెందిన 40 ఏళ్ల పాక్షిక మూగ, చెవుడు, మానసిక వైకల్యం కలిగిన మహిళ 2021 నవంబరు 28న ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన బండి శంకర్ ఇంట్లోకి ప్రవేశించి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి తల్లి అక్కడికి రావడంతో నిందితుడు పరారయ్యాడు. ఆమె ఫిర్యాదు మేరకు అప్పటి టేకుమట్ల ఎస్ఐ కె. రమణారెడ్డి కేసు నమోదు చేయగా, అప్పటి చిట్యాల సీఐ పి.వెంకట్ దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ వాదనలు వినిపించారు. కోర్టు మానిటరింగ్ అధికారి, పీసీఆర్ ఇన్‌స్పెక్టర్ బి. రాజు పర్యవేక్షణలో కోర్టు లైజనింగ్ అధికారి ఏఎస్ఐ జి. వెంకన్న, కానిస్టేబుళ్లు సీహెచ్. జ్యోతి, పి. శ్వేత విచారణకు సహకరించారు. భరోసా లీగల్ సపోర్ట్ ఆఫీసర్ జి. రజిత బాధితురాలికి న్యాయ సహకారం అందించారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అభినందించారు.

దసరా సెలవుల్లోనూ శ్రీ చైతన్య పాఠశాల నిర్వహణ

* ఎస్ఎఫ్ఐ ఆగ్రహం.. ఎంఈఓ సమక్షంలో పాఠశాల మూసివేత.




నర్మెట/జనగామ,ప్రజాస్ఫూర్తి : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దసరా సెలవుల ను పాటించకుండా నర్మెట మండల కేం ద్రం లోని శ్రీ చైతన్య పాఠశాలను నిర్వ హించడం పై ఎస్ఎఫ్ఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సెలవుల సమ యం లోనూ పాఠశాల నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తించిన నర్మెట మండల ఎస్ఎఫ్ఐ నాయకుడు భూక్యా కృష్ణ పా ఠశాలను సందర్శించి, ఈ విషయాన్ని మండల విద్యాశాఖాధికారి దృష్టికి తీ సుకెళ్లారు. దీంతో ఎంఈఓ సమక్షంలో పాఠశాలను మూసివేశారు. ప్రభుత్వ సెలవుల నిబంధనలను ఉల్లంఘించే ప్రైవేట్ పాఠశాలల పై విద్యాశాఖ అధి కారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టా లని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠ శాలలు నిర్వహించే యాజమాన్యాల పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల హక్కులను కాపాడేందుకు ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన సెలవుల్లోనూ పాఠశాలలు నిర్వహిస్తుం టే విద్యాశాఖ అధికారులు ఏం చేస్తు న్నారని ప్రశ్నించారు. ఇలాంటి ఘటన లు పునరావృతం కాకుండా అధికారు లు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కలెక్టరేట్ లో ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు



ప్రజాస్ఫూర్తి,భైంసా:జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 189 మంది వయోవృద్ధులు స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ, వయోవృద్ధులు స్వయం సహాయక సంఘాలలో చేరడం వల్ల చేకూరే ఆర్థిక, సామాజిక ప్రయోజనాలపై ఈ సందర్భంగా వారికి సమగ్రమైన అవగాహన కల్పించారు. వయోవృద్ధులలో పొదుపు అలవాటును పెంపొందించడం, ఆర్థిక స్వావలంబన సాధించడం, సంఘాల ద్వారా పరస్పర సహకార ప్రాముఖ్యతను వివరించారు. వారి జీవనోపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లభించే రకరకాల ప్రయోజనాలను ఏ విధంగా వినియోగించుకోవాలో తెలియజేశారు. వయోవృద్ధులతో బతుకమ్మలను స్వయంగా తయారు చేయించి, వారితో బతుకమ్మ ఆటపాటలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు,సిబ్బంది,వయోవృద్ధులు,తదితరులు పాల్గొన్నారు.

బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయం లో అష్టదళ పాద పద్మారాధన



చిల్పూరు/జనగామ, ప్రజాస్ఫూర్తి : చిల్పూరు గుట్టపై కొలువైన శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయం లో మంగళవారం అష్టదళ పాద పద్మారాధ న పూజను అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఆలయ అర్చకులు బంగారు పద్మాలతో స్వామి వారికి ప్రత్యేక పూజ లు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదా లు అందజేశారు.దేవాలయ చైర్మన్ పొ ట్లపల్లి శ్రీధర్ రావు, కిరణ్మయి దంపతు లు రూ.516 చెల్లించి పూజలో పాల్గొ న్నారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద సం ఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజా కార్యక్ర మం ఆలయ కార్యనిర్వహణాధికారి బి. లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో జరిగింది. కా ర్యక్రమంలో కనిష్ట సహాయకులు సీహె చ్ రాజేందర్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు బి.రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు

*** 'జై సిరికొండ' నినాదాలతో భూపాలపల్లి హోరెత్తింపు**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి):తెలంగాణ తొలి శాసనసభాపతి, బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణులు, తెలంగాణ ఉద్యమకారులు, అభిమానులు బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. 'జై సిరికొండ' నినాదాలతో పట్టణం హోరెత్తింది. మంజూర్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయం నుంచి గణేశ్ చౌక్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అక్కడ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదానంలో రెండు వేల మందికి పైగా పాల్గొన్నారు. ఎండలో జీవనోపాధి కోసం రహదారుల వెంట చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి గొడుగులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధితోపాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లా సాధనలో సిరికొండ మధుసూదనాచారి కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధత, సేవాభావం ఆదర్శనీయమన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో ప్రజలకు మరిన్ని సేవలందించాలని ఆకాంక్షించారు.

నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

*** పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి):ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.తీవ్ర, సాధారణ నేరాల కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. తప్పిపోయిన వ్యక్తుల ఆచూకీ గుర్తించడంతోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. మహిళలు, చిన్నారులపై నేరాలు, పోక్సో కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యం వహించరాదన్నారు.దొంగతనాల నివారణకు రాత్రి గస్తీని ముమ్మరం చేయాలని, సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించి చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, జూదంపై కఠినంగా వ్యవహరించాలని, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడంతోపాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మెరుగుపర్చాలని సూచించారు.సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్‌కుమార్, డీఎస్పీలు ఎ. సంపత్‌రావు, సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

శ్రీదేవి నవరాత్రి ఉత్సవ కమిటీ చండీస్వరి యూత్ 16వ వార్షికోత్సవం



ప్రజాస్ఫూర్తి / ఖమ్మం జిల్లా: శ్రీదేవి నవరాత్రి ఉత్సవ కమిటీ చండీశ్వరి యూత్ 16వ వార్షికోత్సవం ఖమ్మం జిల్లాలో గల ఖమ్మం లోని ఎఫ్ సి ఐ గూడం దగ్గర్లో గల బిరప్ప గుడి ఆవరణలో అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలు జరిగిన్నాయి. ఈ వేడుక తిలకించేందుకు నగరంలోని చుట్టుపక్కల ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. శ్రీదేవి నవరాత్రి ఉత్సవ కమిటీ చండీశ్వరి యూత్ గత 15 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాలను నిర్వహించుకుంటూ 16వ వార్షికోత్సవంలోకి అడుగు పెట్టినారు. ఈ కార్యక్రమంలో 4 వేల పైగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ ప్రాంగణంలోని ప్రజలు అంతా భక్తిమయంలో మునిగిపోయారు.ఈ కార్యక్రమం అంతా కమిటీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీదేవి నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షులు బండ రవి, సెక్రెటరీ ఆరూరి నరేష్,, కోశాధికారి మలగా శ్రీకాంత్, గౌరవ సభ్యులు కర్రి జనార్ధన్, మంగ రవి, మరాఠి ధీరేష్, మీరు మహేష్ పాల్గొన్నారు.

చెల్పూర్‌లో రైతుల ధర్నా

24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

: మాజీ ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి):రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గణపురం మండలం చెల్పూర్ వద్ద జాతీయ రహదారి 353పై నిర్వహించిన ధర్నాకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ కోతలు, లోవోల్టేజీతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, మోటార్లు కాలిపోతూ అదనపు ఆర్థిక భారం పడుతోందని అన్నారు. వరి పంట చివరి దశలో, మిర్చి పంటకు నీరు అవసరమైన సమయంలో నిరంతర విద్యుత్ అందించాలని కోరారు. 24 గంటలు సాధ్యం కాకపోతే కనీసం 15 నుంచి 16 గంటలైనా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఎరువుల పంపిణీలో యాప్ విధానం వల్ల రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కొందరు వ్యాపారులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. విద్యుత్, ఎరువుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతుల పంటలను కాపాడాలని కోరారు. విద్యుత్ సరఫరాపై ఉన్నతాధికారులు సమీక్షించి వ్యవసాయానికి సరిపడా విద్యుత్ అందించేలా చర్యలు తీసుకోవాలని గండ్ర వెంకట రమణారెడ్డి డిమాండ్ చేశారు.

అధికారుల సమన్వయంతో జనగణన విజయవంతం చేయాలి

: కలెక్టర్ కె.హరిత



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజాస్ఫూర్తి:జనాభా గణన రెండో విడత కార్యక్రమాన్ని అధికారుల పూర్తిసమన్వయంతో అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, మాస్టర్ ట్రైనర్లు వివరించే ప్రతి అంశంపై ఛార్జి అధికారులు క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కె.హరిత పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జనాభా గణన రెండో విడతపై జిల్లా, డివిజన్ స్థాయి ఛార్జి అధికారులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. తొలి విడతలో చేపట్టిన గృహ గణనను ఎంతో విజయవంతంగా పూర్తి చేశామని, అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రెండో విడత జనగణన ప్రక్రియను కూడా విజయవంతం చేయాలని కోరారు.మరోవైపు, గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఈ నెల 16 నుంచి నవంబరు 5 వరకు సిర్పూర్ కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన 257వ 'లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్' ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ ప్రత్యేక వైద్య రైలులో వివిధ వ్యాధులతో బాధపడుతున్న ప్రజలు ఉచిత వైద్య పరీక్షలు, అనుభవజ్ఞులైన వైద్యుల సలహాలు,అవసరమైన శస్త్రచికిత్సలను పొందవచ్చని తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 16 నుంచి 21 వరకు కంటి పరీక్షలు, ఓపీ సేవలతో పాటు మహిళలకు ప్రత్యేకంగా గర్భాశయ సంబంధిత సమస్యలు, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు (పాప్ స్మియర్ స్క్రీనింగ్) నిర్వహించనుండగా, 17 నుంచి 22 వరకు కంటి శస్త్రచికిత్సలు ఉంటాయని పేర్కొన్నారు. అలాగే 22 నుంచి 27 వరకు చెవి వైద్య పరీక్షలుఓపీ సేవలు (23 నుండి 28 వరకు శస్త్రచికిత్సలు), 28 నుంచి 31 వరకు ఆర్థోపెడిక్ పరీక్షలు, ప్లాస్టిక్ సర్జరీ (చీలిక పెదవులు, కాలిన గాయాల అనంతర సమస్యలకు) పరీక్షలు (29 నుండి నవంబరు 1 వరకు శస్త్రచికిత్సలు), మరియు నవంబరు 1 నుంచి 5 వరకు దంత వైద్య పరీక్షలు, సేవలు అందించనున్నట్లు వివరించారు. ఈ వైద్య శిబిరానికి హాజరయ్యే రోగులు తమ ఆధార్ లేదా ఇతర గుర్తింపు కార్డులను వెంట తెచ్చుకోవాలని, రోగితో పాటు కేవలం ఒక్క సహాయకుడికి మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఉచిత వైద్య సేవల గురించి మరిన్ని వివరాలు కావాల్సిన వారు 7039673973 నంబరును సంప్రదించవచ్చని సూచించారు. ఇదిలా ఉండగా, రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాగు విధానాలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృతమైన అవగాహన కల్పించేందుకు ఈ నెల 15న ఉదయం 10 గంటలకు జానకాపూర్‌లోని ప్రేమల గార్డెన్‌లో 'కిసాన్ మేళా'ను ఘనంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. 'ఆత్మ' చైర్మన్ హోదాలో ఈ మేళా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కలెక్టర్, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు ఈ వేదిక దోహదపడుతుందన్నారు. ఈ మేళాలో వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య, మార్కెటింగ్, సహకార, పౌరసరఫరాలు, పంచాయతీరాజ్ తదితర వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రదర్శన స్టాళ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఆయా శాఖల ద్వారా రైతులకు అందుతున్న సేవలు, రాయితీలు, ప్రభుత్వ పథకాలను అధికారులు నేరుగా వివరిస్తారని, రైతులు ఎదుర్కొంటున్న సాగు సమస్యలకు నిపుణుల ద్వారా తగిన సూచనలు, సలహాలు అందించడమే కాకుండా నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై రైతులకు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు.జిల్లాలోని రైతులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ కిసాన్ మేళాను, అలాగే లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ వైద్య శిబిరాలను విజయవంతం చేయాలని కలెక్టర్ కె.హరిత కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి గురవయ్య, మాస్టర్ ట్రైనర్ ఉషన్న, జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేశ్వర్, సంబంధిత శాఖల ఛార్జి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఎన్‌డీ నాయకురాలు మంజుల మృతి



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం:సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడెం పట్టణ కమిటీ సభ్యురాలు, ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) జిల్లా నాయకురాలు జాడి మంజుల అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో సోమవారం రాత్రి మృతి చెందారు. మంగళవారం ఆమె మృతదేహాన్ని కొత్తగూడెంకు తీసుకురాగా పలు వామపక్ష పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు నివాళులర్పించారు. 2004లో పీడీఎస్‌యూ ఉద్యమం ద్వారా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన మంజుల విద్యార్థి ఉద్యమాలతోపాటు తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలకంగా పనిచేశారు. ఉద్యమంలో భాగంగా జైలు నిర్బంధాలు, కేసులను ఎదుర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు కొండ జంపన్నను ప్రేమ వివాహం చేసుకోగా వీరికి ఒక కుమారుడు అద్విన్ పూలే ఉన్నారు. మంజుల పార్థివదేహాన్ని ప్రజలు, పార్టీ కార్యకర్తల సందర్శనార్థం కొత్తగూడెంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఉంచారు. ఈ సందర్భంగా సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు పార్టీ జెండాను ఆమె పార్థివదేహంపై కప్పి నివాళులర్పించారు. ఐఎఫ్‌టీయూ కొత్తగూడెం ఏరియా కార్యదర్శి సంజీవ అధ్యక్షతన నిర్వహించిన సంతాప సభలో గౌని నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా నాయకుడు ఉప్పుశెట్టి రాహుల్, సీపీఎం జిల్లా నాయకుడు లిక్కి బాలరాజు, పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కె. సురేందర్, ఉక్లా, తెలంగాణ ఉద్యమకారులు సంఘం వెంకట పుల్లయ్య, పురుషోత్తం, ఎస్. ఉపేందర్‌రావు,అనుదీప్,విద్యార్థి ఉద్యమ నాయకులు కంపాటి పృధ్వి, సాంబ, ప్రణయ్, గణేష్, అభిమన్యు, అజిత్ తదితరులు ప్రసంగించారు. మంజుల ఉద్యమ జీవితాన్ని గుర్తుచేసుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.

జాతీయ, రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడాకారులను అభినందించిన కలెక్టర్ అంకిత్



ప్రజాస్ఫూర్తి, భద్రాది కొత్తగూడెం: జిల్లాకు చెందిన సాఫ్ట్‌బాల్ క్రీడాకారులు జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి పతకాలు సాధించడంపై జిల్లా కలెక్టర్ అంకిత్ అభినందించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్‌ను కలిసిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు చెందిన క్రీడాకారులు జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో పతకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమన్నారు. క్రీడల్లో ప్రతిభను కనబరుస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని క్రీడాకారులకు సూచించారు. మహారాష్ట్రలోని ఛత్రపతి శివాజీ నగర్‌లో సెప్టెంబర్ 27 నుంచి 30 వరకు నిర్వహించిన 39వ సబ్-జూనియర్ జాతీయ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో రుద్రంపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పి.వర్షిత తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించి కాంస్య పతకం సాధించింది. నిజామాబాద్ జిల్లా తోర్లికొండలో అక్టోబర్ 11, 12 తేదీల్లో నిర్వహించిన 11వ తెలంగాణ రాష్ట్ర అండర్-13 మినీ సబ్-జూనియర్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా క్రీడాకారులు రాణించి రజత పతకం సాధించారు. 10 మంది సభ్యులతో కూడిన రాష్ట్ర జట్టులో ఆరుగురు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన క్రీడాకారులు ఉండటం విశేషం. రజత పతకం సాధించిన జట్టులో సుధిమల్లకు చెందిన బి.అవంతిక బెస్ట్ ఆల్‌రౌండర్‌గా నిలవగా, అదే గ్రామానికి చెందిన సిహెచ్. యశ్వంతి, రామవరానికి చెందిన ఎం. జ్ఞానేశ్వరి, కె. రిషిత శ్రీ, కొత్తగూడెంకు చెందిన కె. తన్వర్షిణి, సుజాతనగర్ మండలం సులానగర్‌కు చెందిన బి. పావని ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి ఎం. పరంధామ రెడ్డి, కోచ్ పొన్నాల పృథ్వీరాజ్, పీడీ కవిత తదితరులు పాల్గొన్నారు.

ఒకే బంధు వర్గానికి...పదవులా...

*** మున్నూరు కాపు సంఘం మూడు ముక్కలు కావడానికి కారణం మీరు కాదా**



ప్రజాస్ఫూర్తి , ఖమ్మం జిల్లా:మున్నూరు కాపు సంఘంలో ఒకే బంధు వర్గానికి పదవులా అని ఆ సంఘం నాయకులు ప్రశ్నించారు.ఖమ్మం లోని రాపర్తి శరత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో మున్నూరు కాపు సంఘం సీనియర్ రాష్ట్ర నాయకులు శెట్టి రంగారావు, మాజీ కార్పొరేటర్, సంఘం నగర అధ్యక్షులు రాపర్తి శరత్ మాట్లాడారు. సీనియర్ నాయకులు మేకల సంగయ్య ఫోటో లేకుండా ఫ్లెక్సీలు వేశారని, ఇది అవమానకరమని అన్నారు. అందరూ కలిసి ఉండాలని అనే ఉద్దేశ్యంతో ఏనాడూ సంఘంలో పని చెయ్యని శీలంశెట్టి వీరభద్రం ను జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించినా తాము అంగీకరించామన్నారు. 11 ఏళ్ల నుండి సంఘాన్ని అడ్డం పెట్టుకుని పబ్బం గడుపుకున్నదెవరో అందరికీ తెలుసునన్నారు. రాపర్తి కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిని నగర అధ్యక్షులు గా నియమించినందుకు కుట్ర చేశారన్నారు. ఆత్మీయ సమ్మేళనానికి తమను ఎందుకు పిలువలేదో చెప్పాలన్నారు.కలిసిపోయే గుణముంటే తమను పిలిపించి మాట్లాడాలి కదా అన్నారు. కలిసిపోవడానికి తాము సిద్ధమేనన్నారు. లేకుంటే కుల పెద్దలను సంప్రదించి తమ పని తాము చేసుకుపోతామన్నారు. త్వరలోనే జిల్లా, నగర కమిటీలు వేస్తామన్నారు. ఈ సమావేశం లో ట్రస్టు బోర్డు సెక్రటరీ కలిశెట్టి నర్సయ్య, గౌరవ సలహాదారులు మూలగుండ్ల శ్రీహరి, నగర కార్యదర్శి బైరిశెట్టి శ్రీనివాస్, కోశాధికారి గంగిశెట్టి శ్రీనివాస్, కోయచలక ఉప సర్పంచ్ మాధవశెట్టి హన్మంతరావు, కార్మిక విభాగం అధ్యక్షుడు విప్లవ కుమార్, మహిళా విభాగం నాయకురాలు బాసెట్టి శ్రావ్య, నాయకులు బైరిశెట్టి పవన్ కుమార్, పసుపు లేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి

*** నిరవధిక సమ్మెకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సంఘీభావం**



భూపాలపల్లి టౌన్, (ప్రజాస్ఫూర్తి): ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పాత్ర కీలకమని, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎన్‌హెచ్‌ఎం జేఏసీ ఆధ్వర్యంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రవి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు వైద్య సేవలందించిన ఉద్యోగుల సేవలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు.వైద్యారోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల్లోని వ్యత్యాసాలను తొలగించి, అందరికీ సమాన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్హులైన ఉద్యోగుల క్రమబద్ధీకరణపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని సూచించారు. దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సమగ్రంగా పరిశీలించి, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల పోరాటానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, వారికి న్యాయం చేయాలని గండ్ర విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

: డీఆర్‌డీఏ భాస్కర్



లింగాల ఘణపురం/జనగామ, ప్రజా స్ఫూర్తి : రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్ర భావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో పెట్టుకుని రైతు లు ముందస్తు ప్రణాళికతో ప్రత్యామ్నా య పంటల సాగుపై దృష్టి సారించాలని డీఆర్‌డీఏ భాస్కర్ సూచించారు. మంగ ళవారం నెల్లుట్ల గ్రామంలో వీబీజీ రామ్ జీ పథకం కింద చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని, వరి సాగుకు బదులుగా కూరగాయలు, ప ప్పు దినుసుల వంటి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడం ద్వారా పెట్టు బడులు తగ్గించుకుని, మెరుగైన లాభా లు పొందేందుకు అవకాశం ఉంటుంద ని తెలిపారు. వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొని వ్యవసాయంలో నష్టాలు తగ్గించుకునేందుకు రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పం చ్ సర్సింగ రామకృష్ణ, ఎంపీడీఓ శివశం కర్ రెడ్డి, ఈ.సీ సతీష్, టీ.ఏ కనకయ్య, ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, వార్డు సభ్యురాలు బొజ్జం సునీత ప్రభా కర్, నాయకులు జెగ్గం అశోక్, యేనగం దుల భాస్కర్,కరబార్ చెరుకు అజయ్, ఫీల్డ్ అసిస్టెంట్ నల్ల శ్రీనివాస్ తదితరు లు పాల్గొన్నారు.

వర్షపు నీటి నిల్వతో సాగునీరు.. చేపల పెంపకంతో అదనపు ఆదాయం.



జనగామ, ప్రజాస్ఫూర్తి : ఫామ్ పాండ్ల నిర్మాణంతో వర్షపు నీటిని నిల్వ చేసు కుని పంటలకు అవసరమైన సమయం లో సాగునీరు అందించడంతో పాటు,చే పల పెంపకం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగ ళవారం పాలకుర్తి మండల కేంద్రం, అ య్యంగార్ పల్లి ప్రభుత్వ భూమిలో ని ర్మిస్తున్న ఫామ్ పాండ్ పనులను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా శిఖం భూమిలో చేపల పెంపకం కోసం చేపట్టి న ఫిష్ పాండ్ నిర్మాణ పనులను పరిశీ లించి, పనుల పురోగతి పై అధికారుల ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫామ్ పాండ్ల ద్వారా వర్షపు నీటిని ని ల్వ చేసుకోవడంతో పాటు భూగర్భ జలమట్టం పెరుగుదలకు దోహదపడు తుందని తెలిపారు. ఫిష్ పాండ్లలో చేప ల పెంపకం చేపట్టడం ద్వారా రైతులకు అదనపు ఆదాయ వనరులు అందుబా టులోకి వస్తాయని పేర్కొన్నారు. ఫామ్ పాండ్ల నిర్మాణ పనులను నాణ్యతా ప్ర మాణాలకు అనుగుణంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. .ఈ తనిఖీలో డీఆర్‌డీఓ భాస్కర్,ఎంపీ డీఓ వేదవతి, ఇతర సంబంధిత అధికా రులు పాల్గొన్నారు.

MOVIE TIME



తిరుమల శ్రీవారిని దర్శించుకున్న విరోష్

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ, రష్మిక దంపతులు తిరుమల శ్రీవారిని మంగళవారం ఉదయం దర్శించుకున్నారు. సుప్రభాత సేవలో శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ పండితులు వారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

బోల్డ్ బయోపిక్‌లో త్రిప్తి డిమ్రి

విద్యాబాలన్ హీరోయిన్‌గా నటించిన బాలీవుడ్ మూవీ డర్టీ పిక్చర్‌కు దాదాపు పదిహేనేళ్ల తర్వాత సీక్వెల్ రాబోతుంది. డర్టీ పిక్చర్ 2 పేరుతో ఈ సీక్వెల్‌ను రూపొందిస్తోన్నట్లు నిర్మాత ఏక్తాకపూర్ ప్రకటించింది. డర్టీ పిక్చర్ తరహాలోనే తమిళ హీరోయిన్ నిషా నూర్ కథతో డర్టీ పిక్చర్ 2 తెరకెక్కుతోన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ బయోపిక్‌లో హీరోయిన్‌గా త్రిప్తి డిమ్రీ ఖరారైనట్లు ప్రచారం జరుగుతోంది. హిందీతో పాటు దక్షిణాదిలో త్రిప్తి డిమ్రికి ఉన్న బోల్డ్ ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకొని మేకర్స్ ఆమెను సంప్రదించినట్లు తెలిసింది. ఏక్తా కపూర్‌తో ఉన్న అనుబంధంతో ఈ సీక్వెల్‌లో నటించడానికి ఈ బ్యూటీ అంగీకరించినట్లు సమాచారం. కెరీర్‌లో త్రిప్తి డిమ్రి అంగీకరించిన ఫస్ట్ బయోపిక్ మూవీ ఇదే కావడం గమనార్హం.



ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా ఛాన్స్‌లు

యశ్ టాక్సిక్‌తో కెరీర్‌లో ఎనిమిదో ఫ్లాప్‌ను తన ఖాతాలో వేసుకుంది కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్. ఈ డిజాస్టర్లతో సంబంధం లేకుండా తెలుగులో రెండు సినిమాలను అంగీకరించింది. నాని హీరోగా 96 ఫేమ్ ప్రేమ్ కుమార్ డైరెక్షన్‌లో రూపొందుతోన్న సినిమాలో హీరోయిన్‌గా నటించబోతుంది. నాయకానాయికల కెమిస్ట్రీ ప్రధానంగా సాగే ఈ సినిమాలో హీరోయిన్‌గా రుక్మిణి వసంత్‌ను ఫైనల్ చేసినట్లు చెబుతోన్నారు. హీరోతో సమానంగా ప్రాధాన్యమున్న క్యారెక్టర్‌లో ఈ కాంతార బ్యూటీ కనిపించబోతున్నట్లు సమాచారం. ఈ లవ్‌స్టోరీతో పాటు ఒకే ఒక జీవితం దర్శకుడితో ఓ లేడీ ఓరియెంటెడ్ మూవీకి ఈ ముద్దుగుమ్మ ఒకే చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. ఇది తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో ఏకకాలంలో ఈ సినిమా రూపొందనుందని ప్రచారం జరుగుతోంది.



జీరో కట్స్ రఫ్పాడించిన విజయ్

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన రణబాలి మూవీ దసరా కానుకగా అక్టోబర్ 16న థియేటర్లలోకి రాబోతుంది. హిస్టారికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ మూవీకి రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వం వహించారు. 1870 – 80 దశకంలో రాయలసీమ ప్రాంతంలో బ్రిటీషర్లు సాగించిన అకృత్యాలు.. వారిని ఎదురించి పోరాడిన ఓ యోధుడి కథతో ఈ మూవీ రూపొందుతోంది. రణబాలి సెన్సార్ మంగళవారం పూర్తయ్యింది. టీజర్, ట్రైలర్‌లో హింస, వయలెన్స్‌తో పాటు బూతులు ఎక్కువగా ఉండటంతో సెన్సార్ బోర్డ్ నుంచిఈ మూవీకి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందంటూ టాలీవుడ్ వర్గాల్లో ప్రచారం జరిగింది. విజయ్ చెప్పిన డైలాగ్స్ చాలా వరకు మ్యూట్ చేయచ్చునని అన్నారు. కానీ సెన్సార్ బోర్డ్ ఒక్క కట్ లేకుండా యూ. ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. డైలాగ్స్, వయలెన్స్ విషయంలో ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదని సమాచారం.

అచ్చ తెలుగు అమ్మాయిగా పూజా హెగ్డే




శ్రీ శ్రీ మూవీతో దాదాపు నాలుగేళ్ల తర్వాత టాలీవుడ్‌లోకి రీఎంట్రీ ఇస్తోంది పూజా హెగ్డే. బుట్టబొమ్మ బర్త్‌డే సందర్భంగా మంగళవారం మేకర్స్ ఓ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో అచ్చ తెలుగు అమ్మాయిగా ట్రెడిషనల్ లుక్‌లో పూజా హెగ్డే కనిపిస్తోంది. దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తోన్న ఈ మూవీకి రవి నేలకుడిటి దర్శకత్వం వహిస్తున్నారు. నాలుగేళ్లు లాంగ్ గ్యాప్ తర్వాత శ్రీ శ్రీ మూవీతో టాలీవుడ్‌లోకి పునరాగమనం చేస్తోంది. రొమాంటిక్ లవ్‌స్టోరీగా తెరకెక్కుతోన్న శ్రీ శ్రీ మూవీ షూటింగ్ పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుతున్నారు. డిసెంబర్ ఫస్ట్ వీక్‌లో శ్రీ శ్రీ ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది.

ఓటీటీలోకి మలయాళం థ్రిల్లర్ మూవీ



సీనియర్ నటి ఊర్వశి, జోరు జార్జ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఆశ డిఫరెంట్ థ్రిల్లర్ మూవీగా మలయాళ ప్రేక్షకులను మెప్పించింది. సఫర్ సనల్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ఐశ్వర్యలక్ష్మి హీరోయిన్‌గా నటించింది. ఆమెతో లక్ష్మి మీనన్, విజయ్ రాఘవన్, భాగ్యలక్ష్మి కీలక పాత్రల్లో నటించారు. సెప్టెంబర్‌లో థియేటర్లలో రిలీజైన ఆశ మూవీ థియేటర్లలో మంచి వసూళ్లను రాబట్టింది. ఈ సినిమాకు జోజు జార్జ్ ఓ రచయితగా పనిచేశారు. తాజాగా ఆశ మూవీ ఓటీటీలోకి వచ్చేస్తోంది. అక్టోబర్ 16 నుంచి జీ5 ఓటీటీలో స్ట్రీమింగ్ కాబోతుంది. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, హిందీ వెర్షన్లలో రిలీజ్ కాబోతుంది.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.